విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 10 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఏలేరుకు పోటెత్తిన వరద

- దిగువకు 20 వేల క్యూసెక్కుల నీరు విడుదల
- ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా అధికార యంత్రాంగం
- ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- టెలీ కాన్ఫెరెన్స్‌లో కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏజెన్సీ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు జలాశయంలోకి భారీఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. ఏలేరు జలాశయం పూర్తి సామర్థ్యం 86.56 సెంటీమీటర్లు కాగా సోమవారం

▶మిగతా 2లో..

ముందస్తు చర్యలు
గుర్రపుడెక్క తొలగింపు

కలెక్టర్ నాగరాణి

విలాంధ్ర-ఆకివీడు: ఉప్పుటేరు వద్ద కొల్లేరు వరద నీటి ఇబ్బంది లేని విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దులోని ఆకివీడు మండలం దుంపగడప వద్ద ఉప్పుటేరులో గుర్రపు డెక్క, కిక్కిస తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్.పి. అద్నాన్ నయీమ్ ఆస్మి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. కొల్లేరు నీరు ఉప్పుటేరు ద్వారా మాత్రమే సముద్రంలో కలుస్తుందన్నారు. కొల్లేరు ఉప్పుటేరు వద్ద కలిసే ప్రాంతంలో నీటి ప్రవాహానికి కిక్కిస అడ్డంకిగా ఏర్పడింద న్నారు. ఉప్పుటేరు రైల్వే బ్రిడ్జి,ఆర్ అండ్ బి బ్రిడ్జి దిగువ భాగంలో జరుగుతున్న కిక్కిస

▶మిగతా 2లో

జీజీహెచ్‌లో భవన నిర్మాణ పనులు వేగవంతం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి క్రిటికల్ కేర్ విభాగపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య కళాశాల భవన నిర్మాణాల పురోగతి, వైద్య విద్యార్థులకు వసతులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవ పై జి జి హెచ్ సూపరింటేండెంట్, డిఎం హెచ్ఓ,డిసిహెచ్ఎస్ వివిధ విభాగాల వైద్యాధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి సమీక్షిస్తూ ప్రస్తుతం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే 350 బెడ్స్ స్థాయిని 635 కి చెంది

అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి ఇంకా నిర్మాణ దశలో ఉన్న భవనాల పురోగతిని వేగవంతం చేసి అప్పగించాలని ఆదేశించారు. క్రిటికల్ కేర్ విభాగం డిసెంబర్ నాటికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకుని రావాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో అదనపు సౌకర్యాలు కల్పిం చేందుకు, అదనపు షెడ్లను నిర్మించాలని ప్రతిపాదించగా సమా వేశంలో ఆమోదించినట్టు తెలిపారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, అత్యవసర రోగులు బెడ్స్, జి జీ హెచ్ ఎమర్జెన్సీ బ్లాక్, ఎమ్ సి హెచ్ భవనం మూడు నాలుగు అంతస్తుల నిర్మాణం, ఓపి విభాగం, గైనిక్, పీడియాట్రిక్స్, ఈఎన్ టి, సైకియాట్రీ, డెర్మటాలజీ,క్రిటికల్ కేర్

▶మిగతా 2లో..

త్వరితగతిన పంట నష్టం అంచనాలు 3

ఉచిత ఇసుక రవాణాకు లారీ యజమానులు సహకరించాలి 8

ఉధృతంగా ప్రవహిస్తున్న ఎర్రకాలువ 3

లంక గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం : కామినేని 8

రేపటి నుంచి కొత్త మార్గదర్శకాలు

- ఇసుక రవాణ చేసే వాహనాలను ఆన్‌లైన్ ద్వారా తక్షణమే రిజిస్టర్ చేసుకోవాలి
- కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ఇసుక రవాణా చేసే వాహనా లను ఆన్ లైన్ ద్వారా సోమ వారం నాటికి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు, లారీ యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాలసీపై అవగాహన కలిగించారు. ఈ నెల 11 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ విధానం ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగు తుందన్నారు. ఇందులో

▶మిగతా 2లో

గండ్లు పడకుండా జాగ్రత్తలు

విశాలాంధ్ర - కాకినాడ : భారీ వర్షాలు, తుపాను హెచ్చరిక నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో వివిధ జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ షణ్మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటి ప్రవాహానికి కాలువలకు ఎక్కడా గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న గట్లను ముందుగానే అధికారులు గుర్తించాలన్నారు. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రానున్న 24 గంటలు అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ప్రతి గంటకు పరిస్థితులను అంచనా వేసుకుని క్షేత్రస్థాయి అధికారుల నుంచి సమాచారం మేరకు

వ్యవహరించాలన్నారు. బోట్లు, గజఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, అంగ న్వాడి కేంద్రాలు మూసివేయాలని జిల్లా పాఠశాల, విద్యా శాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో బలహీనంగా ఉన్న భవనాలను గుర్తించి విద్యార్థులను సురక్షిత ప్రదేశానికి తరలించాలని సంక్షేమ వసతి గృహాల అధికారులకు సూచించారు. ముంపు ప్రాంత ప్రజలకు నిత్యవసర సరుకులు (25 కేజీల బియ్యం, ఆయిల్, పంచదారా, కందిపప్పు) పంపిణీ చేసేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారికి తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు డ్రై ఫ్రూట్స్, త్రాగునీరు బాటిల్స్ సిద్ధంగా ఉంచాలని జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎంను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పునరావాస

▶మిగతా 2లో

ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోనేందుకు సిద్ధంకండి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - గణపవరం: యనమదుర్రు డ్రైన్ మొదటి ప్రమాద హెచ్చరిక నేపధ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను

పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం గణపవరం మండలం పిప్పర గ్రామాన్ని సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి, ప్రధాన కాలువ ఉధృతిని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పంట పొలాలను పరిశీలన చేశారు. యనమదుర్రు డ్రైన్ మొదటి ప్రమాద హెచ్చరిక నడుస్తుందని, కాస్త పెరిగితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అవుతుందని ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇసుక బస్తాలు, గెడలు, సర్వేబాదులు, వెదురు తడికలు సిద్దం చేసుకోవాలన్నారు. మండలంలో 446 మంది రైతులు 1,082 ఎకరాలలో పంట నష్ట పోయినట్టుగా గుర్తించినట్టు తెలిపారు. ఎటువంటి పరిస్థితులను ఎదురైనా సమర్ధవంతంగా ఎదుర్కొనుటకు సిబ్బంది సిద్దంగా ఉండాలని రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట గణపవరం తహశీల్దారు వై.కె.వి అప్పారావు, యంపిడివో గద్దల జ్యోతిర్మయి, మండల వ్యవసాయ శాఖ అధికారి వై.వి.యస్.ప్రసాదు, జలవనరుల శాఖ సహాయక ఇంజనీర్లు ఏ.వెంకటేశ్వరరావు, బి.హెచ్. రవి ప్రసాదు రాజు, రెవిన్యూ, ఇరిగేషన్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంట వివరాలు సేకరించండి

విశాలాంధ్ర- పోలవరం: పోలవరం మండలంలో అకాల వర్షాలకు గురైన పంట పొలాల రైతుల వివరాలను గ్రామస్థాయిలో ఒక టీంను ఏర్పాటు చేశామని పోలవరం తహసిల్దార్ సాయి రాజు అన్నారు. సోమవారం పోలవరంలోని మండల ప్రజా పరిషత్

కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారి, అగ్రికల్చర్, పంచాయతీ కార్యదర్శులతో మండలంలో 113 టీములు ఏర్పాటు చేస్తామన్నారు. 33 శాతం కన్నా ఎక్కువ పంట పాడైన, వేసిన పంట దిగుబడి తక్కువైనా సబ్సిడీకి లెక్కించడం జరుగుతుందన్నారు.ఒక రైతుకు ఐదు ఎకరాలకు మించి రాయకూడదని అన్నారు. మండల ప్రత్యేక అధికారిని దేవకీదేవి, ఎంపీడీవో జి. శ్రీను,అగ్రికల్చర్ అధికారి కే. రాంబాబు ఉన్నారు.

ముంపు ప్రాంతాలు సందర్శించిన ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర-భీమడోలు: మండలంలో కొల్లేరు గ్రామం మల్లవరం వరద ముంపు ప్రాంతాలను ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు సోమవారం అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామంలో ఉన్న

పరిస్థితులను పరిశీలించి, స్థానికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారులంతా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీఓ పద్మావతిదేవి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు (1వ పేజీ తరువాయి)

తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొల్లేరులో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ సరిహద్దు మండలం ఆకివీడులోని సిద్దాపురం, చిన్నమిల్లిపాడు గ్రామాల వద్ద పంట పొలాల్లోనికి చొచ్చుకు వస్తున్న వరద నీటిని వీరు పరిశీలించారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ఉప్పుటేరును పరిశీలించిన సందర్భంలో మాట్లాడుతూ ఉప్పుటేరులో యుద్దప్రాతిపదికన పొక్లెయిన్ తో గుర్రపుడెక్క మేటలు తొలగించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా జలవనరుల శాఖ అధికారి పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఇ వెంకటేశ్వరరావు, ఆకివీడు తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

జాగ్రత్తలు

(1వ పేజీ తరువాయి)

కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, 108, 104 అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రోడ్డు భవనాలు, పంచాయతీరాజ్ ఇతర ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో ఉండాల న్నారు. విద్యుత్ సమస్యల తలెత్తకుండా ఏపీఈపీడీసీఎల్, ట్రాన్స్ కో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ భరణి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పేనాయక్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలు

(1వ పేజీ తరువాయి)

భాగంగా ఆన్‌లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంత వరకు 60 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని, మిగిలిన వాహనాల రిజిస్ట్రేషన్ కూడా సోమవారం సాయంత్రం నాటికి పూర్తిచేయాలని ఆదేశం చారు. నూతన ఇసుక విధానం ప్రజలకు మేలు జరిగేలా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. ట్రాన్స్‌పోర్టర్లకు అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా ట్రాన్స్‌పోర్టర్లు సహకరించాలన్నారు. ప్రస్తుతం గరిష్ఠంగా రోజుకు 20 టన్నుల వరకు ఒక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో సరాసరి రోజుకు వెయ్యి మెట్రిక్ టన్నులు బుకింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసే సిబ్బంది అందరికి నూతన విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుంచి కొత్త ఇసుక పాలసీ విధానంలో అమలు చేయవల్సిన విధి విధానాలను వివరించారు. మొబైల్ ఫోన్లు, పిఓఎస్ ప్రింటర్లు, సిమ్ కార్డులు, ప్రోక్యూర్ మెంట్,ఇసుక పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల నమోదుకు ఇ-మెయిల్ అడ్రస్, కంట్రోల్ రూం నెంబరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో మైనింగ్ డిడి రవికుమార్, ఉప రవాణా కమిషనరు ఎస్. శాంతకుమారి, డిపివో టి. శ్రీనివాస విశ్వనాథ్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు,ఆర్టిఓ శ్రీహరి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష,ఇరిగేషన్, సెబ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం

(1వ పేజీ తరువాయి)

బ్లాక్ విభాగాల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా భవన నిర్మాణాలను త్వరితగతిన అందుబాటులో తెచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఉపయోగిస్తున్న భవనాలను, శాశ్వత వైద్య కళాశాల భవనం పూర్తయిన తర్వాత వీటిని నర్సింగ్ కళాశాల, నర్సింగ్ విద్యార్థుల హాస్టల్ కోసం ఉపయోగించవచ్చునన్నారు. బాలుర, బాలికల వసతి వసతి గృహ భవనాలను నిర్మాణాన్ని వేగవంతం చేసి అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్. వసుంధర, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ, ఎన్టీఆర్ వైద్య కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ప్రియాంక, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన వరద

(1వ పేజీ తరువాయి)

ఉదయం 6 గంటల సమయానికి జలాశయంకు 85.60 సెంటీమీటర్లు నీటి మట్టం చేరుకుంది. ఏలేరు ఆయకట్టు పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలాలు, గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ పరిస్థితుల్లో ఏలేరు జలాశయం నుంచి సముద్రానికి నీటిని విడుదల చేసిన కాలువ గట్లు పటిష్టంగా లేకపోవడంతో గండ్లు పడి వరద ముంపు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు వరుసగా వరద నీరు అధికంగా వచ్చి చేరుతోంది. ఉదయం 21603 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం ఉండగా, మధ్యాహ్నం 4 గంటల సమయానికి ఏలేరుకి వరద 45755 క్యూసెక్కులు నీరు వచ్చి చేరిందని ఎఇ పట్టాభిరామయ్య చౌదరి వెల్లడించారు. ప్రస్తుతానికి వివిధ కాలువల ద్వారా 21775 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఏలేరు జలాశయం భద్రత దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు పెరిగేకొలది ఇరిగేషన్ అధికారులు క్రమ క్రమంగా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏలేరు ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే అధికారులు దండోరా ద్వారా తెలిపారు. ఏలేరు జలాశయం నీటి నిలువల పై కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఏలేరు నీరు దిగువకు విడుదల చేయడంతో అటు పెద్దాపురం, సామర్లకోట, కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు, యు కొత్తపల్లి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలలో పంట కాలువలకు అక్కడక్కడ గండ్లు పడుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేశ్వరంలోని చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. ఏలేశ్వరం, అప్పనపాలెం వంతెనపై రాక పోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. నేడు ఏలేరు నుండి అధిక మొత్తంలో నీరు విడుదల చేయడంతో బ్రిడ్జి పైనుండి సుమారు ఐదు అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తోంది. మూడేళ్ల క్రితం భారీ వరదల కారణంగా ఈ వంతెన కుంగిపోయింది. నాటి నుంచి కేవలం ద్విచక్ర వాహనాలపై మాత్రమే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో రావాలంటే అప్పనపాలెంతో పాటు, మరో 4 గ్రామాలకు చెందిన ప్రజలు జగ్గంపేట మండలం మామిడాడ, ఇర్రిపాక, కిర్లంపూడి మండలం సోమవారం గ్రామాల మీదుగా ఎర్రవరం తిరిగి రావలసి వచ్చేది. అయితే ప్రస్తుతానికి ఏలేరు నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో ద్విచక్రవాహనాల రాకపోకలను, పాదచారులను పూర్తిస్థాయిలో నిషేధించారు. దీంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: టి.సి.హెచ్.ఆర్ పాలెంకు చెందిన పాదిల సూర్య ప్రకాష్ కాలువలో పడి మృతి చెందడంతో ఇతని కుటుంబం ఆసరా కోల్పోయిందని ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సందీప్ కోరారు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్న ఈ కుటుంబం భర్త మృతితో ఆసరా కోల్పోయిందని కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలువలో పడి మృతి చెందిన సూర్య ప్రకాష్‌కు సోమవారం అశ్రుత నయనాల మధ్య స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిం చారు. స్థానికులు స్నేహితులు బంధువులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

వరద బాధితులకు సేవలు

విశాలాంధ్ర-లింగపాలెం : విజయవాడ వరద బాధితులకు ధర్మాజీగూడెంలోని పలువురు స్వచ్ఛందంగా సహాయాన్ని అందించారు. కష్ట సమయంలో వీరు విడివిడిగా బాధితులకు తమ వంతు చేయూత నిచ్చారు. ధర్మాజీ గూడెంకు చెందిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ విజయవాడలోని వరద బాధితుల కోసం తమ

అనుచరులతో వెళ్లి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే గ్రామస్తురాలు మైలవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న సరళ కుమారి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సందీప్ తమ అనుచరు లతో వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైల్వే విశ్రాంతి అధికారి దువ్వూరి బాబురావు, గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేసి విశ్రాంతి ఉద్యోగులైన రుజ్వెలెల్ట్, మోహన్ రాయ్ జ్యోతిరాజ్ ఫౌండేషన్ తరపున వరద బాధితులకు సేవలందించారు. గ్రామంలోని అంబేద్కర్ యూత్, వైసిపి యూత్ సభ్యులు స్థానిక సర్పంచి మౌనికా రమేష్, ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను తీసుకువెళ్లి బాధితులకు పంపిణీ చేశారు. గ్రామం నుంచి వెళ్లిన వారు పాలు,నిత్యవసర సరుకులు, మంచినీరు, బిస్కట్లు,రొట్టెలు తదితర నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తమ వితరణను చాటుకున్నారు.

శ్రీ సూర్య అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర-నరసాపురం : శ్రీ సూర్య విద్యా సంస్థల తెలుగు, సంస్కృత విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఆర్. సతీష్, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో డాక్టర్ ఎన్. వి. కృష్ణారావు

ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మహీధర రామమోహనరావు సాహిత్యంలో సామ్యవాద స్పృహ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్‌ను అందు కున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసినట అభినందన కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా ఉన్నప్పుడే ఇలాంటి గొప్ప ప్రయత్నాలు సాధించడానికి వీలవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ - కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ,డిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ గుప్త, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ సహ ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర-ఆకివీడు: ఉప్పుటేరును ఆనుకుని ఉన్న గ్రామాలు భారీ వరద ముంపునకు గురికాకుండా ముందస్తుగా మేల్కొని గత పది రోజులుగా ఉప్పుటేరులో కిక్కిస తొలగింపు పనులను

ప్రారంభించి దబరాల ద్వారా తొలగింపు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ముందస్తు చర్యలు చేపట్టడంలో శ్రద్ధ వహించిన ఇరిగేషన్ సహాయ ఇంజనీర్ వెంకటేశ్వరరావును జిల్లా కలెక్టర్ శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు.

అయ్యంకి సురేష్ బాబుకు సేవారత్న

సయ్యద్ లాల్ సాహెబ్‌కు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: నెల్లూరు పట్టణంలోని శ్రీరేబాల లక్ష్మీ నరసారెడ్డి పుర మందిరం టౌన్ హాలులో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు

మురళీ మోహన్ రాజు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయులకు విద్యారత్న, సామాజిక కార్యకర్తలకు సేవారత్న అవార్డులను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆయా విభాగాలలో సేవలందిస్తున్న వారిని అవార్డుల ప్రధానోత్సవానికి ఎంపిక చేశారు. అందులో భాగంగా మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ, ఇండియన్ యాక్ష్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబుకు జాతీయ సేవారత్న అవార్డు, ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి, విశ్వ భారతి నవోదయ సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ అధ్యక్షులు సయ్యద్ లాల్ సాహెబ్‌కు విద్యారత్న అవార్డులను తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి చేతుల మీదగా, అయ్యంకి సురేష్ బాబు, లాల్ సాహెబ్ లకు అవార్డ్స్ అందజేశారు. గ్రామ సర్పంచ్ దొండపాటి అనిత ఏసుపాధం, చిన్న వెంకటేశ్వరరావు, అన్నారు. స్థానికులు దొండపాటి కోటేశ్వరరావు, రమేష్, లంకపల్లి ఎంకోజి,దినేష్, తదితరులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు.

గ్రామస్తుల సహకారంతో షట్టర్ ఏర్పాటు

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామస్తుల సహకారంతో సాగునీటి కాలువకు కొత్త షట్టర్ ఏర్పాటు చేసినట్లు కొండంగి గ్రామ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. సోమ వారం మండలంలోని క్యాంపు

బెల్ పంట కాలువ ద్వారా కొండంగి గ్రామానికి వెళ్ళు సాగునీటి కాలువకు షట్టర్ లేకపోవడంతో భారీ వర్షాలు కారణంగా ఉప్పుటేరుకు వరద నీరు రావడం వల్ల ఉప్పుటేరు నిండుకుండలా ఉండడంతో పంట కాలవ ద్వారా వర్షపు నీరు ఉప్పుటేరులోకి వెళ్ల నందున చెరువులు, గ్రామం ముంపునకు గురికాకుండా గ్రామాన్ని కాపాడుకునేందుకు కొండంగి గ్రామ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్త ఐరన్ షట్టర్ ఏర్పాటు చేశారు. పంట కాలువకు కొత్త షట్టర్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామం ముంపు బారిన పడకుండా కాపాడుకునేందుకు దోహదపడుతుందని సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-టి నరసాపురం: అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పోలవరం డి.ఎస్.పి. ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను జీలుగుమిల్లి సిఐ బివి రావుతో కలిసి సోమవారం సందర్శించి

రికార్డులు పరిశీలించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాలు పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లా దుతూ మండలంలో జూదక్రీడలపై నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ కేసుల్లో జాగ్రత్తలు వహించాలన్నారు .కేసులు నమోదులో జాప్యం లేకుండా చూడాలన్నారు. దొంగతనాలు, ప్రమాదాలు నివారించే దుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో నిర్వాహకులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.నిమజ్జనం చేసేరోజును ముందుగానే పోలీసు, రెవెన్యూ శాఖకు తెలియ జేయాలన్నారు.సాయంత్రం ఐదు గంటల లోపే గణేష్ నిమజ్జనం చేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐ బివి రావు, ఎస్.ఐ. ఎం. జయబాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

త్వరితగతిన పంట నష్టం అంచనాలు

– జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర -పెదపాడు:వరదలు, భారీ వర్షాలు మూలంగా నమోదు చేస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు.సోమవారం పెదపాడు మండలం సత్యవోలు, నాయుడుగూడెంలలో పంట నష్టం నమోదు వివరాల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పంటదెబ్బ తిన్న రైతులు ఎవ్వరూ అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.భారీ వర్షాలు, వరదలు మూలంగా సేకరిస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ ఈ-పంట ఏమేర నమోదైయింది వ్యవసాయశాఖ అధికా

రులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ ఈ-పంట నమోదులో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని వివరించారు.

జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావు, తహశీల్దారు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ఎర్రకాలువ

రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్: అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మాధవరం వద్ద సోమవారం ఎర్రకాలువ ఉధీతంగా ప్రవహిస్తున్నది. దీంతో మాధవరం,కంసాలి పాలెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతోపాటు కొంగువారి గూడెం ప్రాజెక్టు నుండి అదనపు నీరు విడుదల చేయడం వలన,పులివాగు, జీలుగుమిల్లి, బుట్టాయి గూడెం కొండ ప్రాంతాల నుంచి వస్తున్న వాగులు ఎర్రకాలువలో కలవడంతో నీటి ఉధృతి పెరిగింది.దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. గత జులై నెలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో నందమూరు,మారంపల్లి, మాధవరం, వెంకట్రావుపాలెం, జగన్నాధ పురం, అరుళ్ళ తదితర గ్రామాల్లో వేలాది ఎకరాలు నీటమునిగి వరిపంట పూర్తిగా నష్టపోయింది. అనంతరం రైతులు వేలాది

రూపాయలు వెచ్చించి జిల్లాలోని నలుమూలల నుంచి వరి నారును సేకరించి మరలా నాట్లు వేశారు ఇప్పటికే రైతులు సుమారు ఎకరాకు రూ. 15వేలు వెచ్చించి సాగుచేశారు. మరలా ఎర్రకాలువ ఉధృతి పెరిగి వరినాట్లు ముంపునకు గురైతే తామంతా రోడ్డున పడక తప్పదని నందమూరు, మారంపల్లి, జగన్నాధ పురం, మాధవరం, అప్పారావుపేట తదితర గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండల తహశీల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే నందమూరు అక్విడేట్ వద్ద ఎర్రకాలువ ఉధృతి పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామన్నారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులపై చర్యలు

విశాలాంధ్ర -పెదపాడు : వరద ముంపు వల్ల ఇబ్బంది పడుతున్న పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల్లోని పలు గ్రామాల ప్రజలకు కూటమి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు సేవలు అందిస్తూ వరద సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొంటున్నారని,వారి కృషి ఎంతో అభినంద నీయమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.బుడమేరు వరద వల్ల ముంపుకు గురైన పెదపాడు మండలంలోని గోగుంట గ్రామంలో సోమవారం స్థానిక కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు సిబ్బందితో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో పర్యటిస్తూ వరద ముంపు తీవ్రతను పరిశీలించారు. వరద ముంపు వల్ల ఆవులు, గేదెలకు ఎండు గడ్డి, పచ్చగడ్డి వంటివి లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తరపున మొత్తం 200 టన్నులు టీఎంఆర్ సిద్ధం చేయనుండగా, వాటిలో భాగంగా సోమవారం సుమారు 25మెట్రిక్ టన్నుల టీఎంఆర్‌ను ఒక్కో ఆవు, గేదెకు 25 కిలోలు, దూడకు 5కిలోల చొప్పున సంబంధిత ఆవు గేదెల యజమానులకు అందచేసారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామాలు ముంపునకు గురై

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైసిపి నాయకులు నియోజక వర్గంలో కేరాఫ్ అడ్రస్ లేకుండా పోయారని, "ఎవరు ఎక్కడ ఉన్నా కూడా" అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క వైసీపీ నాయకుడి పై చట్ట పరంగా తగిన చర్యలు తీసుకుని తీరుతామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తేజ్ రతన్, పశు సంవర్థక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డా. జి నెహ్రూ బాబు, డిప్యూటీ డైరెక్టర్ డా.గోవింద రాజు, డా. మోహన్ బాబు, డా కిరణ్, డా.వాణి, డా.గోవింద రాజులు, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ దీపిక సహా పలువురు కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవీయతను చాటిన సింగపూర్ ప్రవాస తెలుగు వాసులు

విశాలాంధ్ర- తణుకు: విజయవాడ వరద బాధితులకు అండగా నిలుస్తూ సింగపూర్ లో నివసించే ప్రవాస తెలుగు వారు బొబ్బా రాజా చౌదరి,సతీష్ పారేపల్లి,రాధిక ప్రసాద్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును విజయ వాడ కలెక్టరేట్‌లో సోమవారం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధా

కృష్ణతో కలసి రూ.17.5 లక్షల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లా దుతూ విజయవాడ నగరాన్ని వరదలు తీవ్రంగా ప్రభావితం చేయడంతో ప్రకృతి విపత్తు అనేక కుటుంబాల జీవితాలను కుదిపేసిందన్నారు. ఈ క్లిష్ట సమయంలో, విజయవాడ ప్రజలకు అండగా నిలబడటంలో సింగపూర్‌లో నివసించే తెలుగు ప్రజలు ముందుండటం గర్వకారణమని ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయంలో, తమ దాతృత్వంతో సహకరించిన ప్రతి ఒక్కరికీ రాజా చౌదరి,సతీష్ పారేపల్లి,రాధిక ప్రసాద్ లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరిమిల్లి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ 32 వ డివిజన్ అయోధ్యనగర్‌లో వరద ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్వయంగా పరిశీలించి అనంతరం వరద నష్టంపై జరుగుతున్న ఎన్యూమరేషన్ నమోదును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సనాతన సాంప్రదాయాలను కాపాడాలి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : భారతీయ సనాతన ధర్మాన్ని, హిందూ, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి వెంకట రామయ్య (చంటి) పిలుపు నిచ్చారు. సోమవారం శ్రీ జరా పహారేశ్వర స్వామి కూరగాయల వర్తక

సంఘం ఆధ్వర్యంలో ఎన్.ఎస్.కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని ఏలూరు ఎమ్ఎల్ఏ బడేటి చంటి సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల సంఘం అధ్యక్షులు బొద్దు గోవిందు, నిర్వాహకులు చంటిని సాదరంగా ఆహ్వానించి, గజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ బడేటి చంటి మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపదైనా హైందవ సంస్కృతి ప్రపంచంలోనే గొప్పదని, సనాతన ధర్మాన్ని, సంస్కృతి, సంప్రదాయాలని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్లపల్లి పార్థసారధి, చోడే వెంకటరత్నం, మారం అను తదితరులు పాల్గొన్నారు.

shubham

శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 425, ఉద్యోగ్ విహార్, ఫేజ్-4, గుర్గావ్-122015 (హర్యానా) ఫోన్: 0124-4212530/31/32, ఇ-మెయిల్: customercare@shubham.co, వెబ్‌సైట్: www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం'గా పిలువనది) యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసు

రిజిస్టర్డ్ కార్యాలయం 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి, అన్సాల్ ఇంపెరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైనా విహార్, న్యూఢిల్లీ-110028 నందు కలిగియున్న సెక్యూర్డ్ క్రెడిటార్ శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్'గా పిలువనది) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పీఏ (నిరర్థక ఆస్తి)గా ప్రకటించబడినదని మీ దృష్టికి తీసుకురావడమైనది. మరియు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీరు రుణం యొక్క మొత్తం మొత్తం బకాయిలు చెల్లించవలసి ఉంటుంది. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితో పాటు కింద పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా మేము మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాన్ని వినియోగించుకోవడానికి ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి అధికారం ఉంటుంది. రుణగ్రహీతలు మరియు హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: -

క్ర. సం.	లోన్ ఎక్కౌంట్ నం./రుణగ్రహీత(లు) పేరు	రుణగ్రహీత చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	హామీగా పెట్టిన ఆస్తి
1	Loan No. OVDA2302000005058721 వద్లాని రమేష్, భీమన రమాదేవి	9-70-18, పోతిన పాపయ్య వీధి, చేపల మార్కెట్ దగ్గర, కొత్తపేట, విజయవాడ అర్బన్, ఆంధ్రప్రదేశ్-520001	23-08-2024 & ₹ 31,87,295/-	ఆర్.ఎస్.నం.764/2, బ్లాక్ నం.18, నూజివీడు మున్సిపాలిటీ, నూజివీడు సబ్ రిజిస్ట్రార్, ఏలూరు జిల్లా, విజయవాడ, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ 534001

తేదీ: 09.09.2024
ప్రదేశము: గుర్గావ్

సం/- అధీకృత అధికారి,
శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

విజయవాడకు బ్రెడ్ ప్యాకెట్లు

విశాలాంధ్ర -భీమవరం: విజయవాడ వరద బాధితులకు మానవత్వంతో దాతలు సహకారం అందించడం గొప్ప విశేషమని డిఎల్ డిఓ కె.సి.హెచ్. అప్పారావు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు దాతల సహకారంతో 5 వేల బ్రెడ్ ప్యాకెట్స్ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కోసం దాతలందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పాతపాటి మురళీ రామరాజు సౌజన్యంతో ఐదు వేల బ్రెడ్ ప్యాకెట్లను కలెక్టరేట్ లో అందించామని అన్నారు. కార్యక్రమంలో డిటీ సన్యాసి రావు, గోపిశెట్టి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు రూరల్ మండలం కలకుర్రు గ్రామాన్ని సోమవారం ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, పంచదార, వంటనూనె, ఉల్లి పాయలు, కందిపప్పు, బంగాళదుంపలు పంపిణీ చేశారు.వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేయడంతోపాటు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు.జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయ చర్యలు నిర్వహిస్తున్నా మన్నారు. ఏలూరు డివిజన్ 7 పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సత్యవతమ్మ సేవలు ఎనలేనివి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పులపర్తి

విశాలాంధ్ర -భీమవరం: గతించిన వారి ఆత్మశాంతికి వారి కుటుంబ సభ్యులు వారి పేరిట సేవా దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. పట్టణ ప్రముఖులు కంతేటి వెంకటరాజు తల్లి కీ.శే. కంతేటి సత్యవతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యవతమ్మ జీవించి ఉన్నంత వరకు అన్నదానం, ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే వారని, వారి కుటుంబ సభ్యులు వారి పేరిట సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, మల్లినిడి తిరుమల రావు, ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజులు సత్యవతమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, సరిపిడకల రామారావు, కుక్కల బాల, వేంద్ర వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పై దృష్టి సారించండి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక అమీనాపేటలోని బాలికల బీసీ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు.ఈ వసతి గృహంలో బాలికలకు అందుతున్న వసతుల పై పరిశీలించారు. ఈ వసతి గృహమునందు పారిశుద్ధ్యం, మురుగునీరు అస్తవ్యస్తంగా ఉన్నదని ఇదే పరిస్థితి కొనసాగితే విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని సూచించారు. అధికారులు పారిశుద్ధ్యము పైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెరల్ లాయర్లు ఎ.గంగాభవాని, కె. సునీత పాల్గొన్నారు.

వృద్ధులే లక్ష్యంగా ఏటిఎం చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : చెడు వ్యసనాలకు బానిసై జల్సాలకు అలవాటు పడిన ఒక వ్యక్తి ఈజీ మనీ కోసం నిరక్షరాస్యులైన వయో వృద్ధులను లక్ష్యంగా ఎంచుకుని ఏటీఎం కేంద్రాల వద్ద వారి దృష్టిని మరలించి వారి బ్యాంకు ఖాతా నుండి సొమ్ములు చోరీ చేసిన నిందితుడిని కైకలూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సోమవారం ఏలూరులోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ నిందితుడి వివరాలను వెల్లడించారు. కోనసీమ జిల్లా ఐ.పోలవరం గ్రామంలోని చెందిన దంగుడు బియ్యం వారి వీధికి చెందిన పల్లా సురేంద్ర గత కొంతకాలంగా ఏటీఎం కేంద్రాల వద్ద చోరీలకు పాల్పడుతూ ఉన్నాడు. సురేంద్ర చదువురాని వృద్ధులను లక్ష్యంగా ఎంచుకొని వారిని ఏమార్చి వారి బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్ము అపహరించి చాకచక్యంగా పరారవుతూ వస్తున్నాడు. ఏటీఎం కేంద్రాల వద్ద వేచి ఉంటూ చదువు రాని వృద్ధులు ఎవరైనా ఏటీఎం వద్దకు సొమ్ములు విత్‌డ్రా చేసుకోవడానికి వస్తుంటే వారిని లక్ష్యంగా ఎంచుకుంటాడు. వారిని మాటలతో ఏమార్చి ఏటీఎం ద్వారా సొమ్ము విత్‌డ్రా చేసి ఇస్తాడు. అనంతరం ఆ సొమ్మును లెక్క చూసుకోమని వృద్ధులకు చెబుతూ ముందుగానే పథకం ప్రకారం తన వద్ద ఉన్న నకిలీ ఏటీఎం కార్డును వారికి అందజేసి పంపించి వేస్తాడు. తర్వాత అతను దొంగిలించిన ఆ ఏటీఎం ద్వారా సొమ్ములు విత్‌డ్రా చేసి బ్యాంక్ ఖాతా ఖాళీ చేస్తాడు. ఈ విధంగా ఇప్పటివరకు సుమారు 60 మంది వృద్ధులను మోసగించి సొమ్ములు స్వాహా చేశాడు. కైకలూరు మండలం సింగాపురం గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్వరావు అనే వ్యక్తిని కూడా ఈ ఏడాది ఆగస్టు 5వ తేదీన ఇదేవిధంగా మోసం చేసి అతని ఏటీఎం ద్వారా రూ.46 వేల రూపాయలు దొంగిలించాడు. దీంతో జిల్లా ఎస్పీ కెపి.శివ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి.కృష్ణ ఆధ్వర్యంలో కైకలూరు టౌన్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా కైకలూరులోని గాంధీ బొమ్మ సెంటర్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా ముద్దాయి ద్విచక్ర వాహనం బజాజ్ పల్సర్ పై వస్తుండగా సురేంద్రను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా ఏటీఎంలో చోరీలకు పాల్పడింది తానేనని అంగీకరించాడు. ముద్దాయి సురేంద్ర పై ఇప్పటివరకు సుమారు 60 కేసులు పలు పోలీస్ స్టేషన్లో నమోదైనట్టు చెప్పారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి

జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితులందరికీ నిత్యావసర వస్తువులు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద పరిస్థితి, నిత్యావసర వస్తువుల పంపిణీపై అధికారులతో సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వరద ప్రభావానికి గురై నష్టపోయిన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనీ, కొల్లేరు ప్రాంతంలోని కొన్ని గ్రామాలలో వరద నీటిలో ఇళ్ళు ముంపునకుగురైన కుటుంబాలకు కూడా నిత్యావసర సరుకులు, త్రాగునీరు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వరద నీరు అత్యధికంగా వచ్చిన స్థాయి ని మార్కింగ్ చేసుకుంటే, ప్రస్తుత వరద పరిస్థితి తగ్గిందా లేదా తెలుస్తుందన్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా జిల్లాలో వరద ప్రమాదం పూర్తిగా తొలగలేదన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని అధికార సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితిపై అప్రమత్తం చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో వాగులు పొంగుతుండడంతో కాజ్ వే లు, కల్వర్టులు వద్ద ప్రజలు, వాహనాల రాకపోకలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వరదల అనంతరం మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పారిశుధ్యం, వైద్యం, సురక్షిత త్రాగునీరు, దెబ్బతిన్న ఇరిగేషన్ వనరులకు మరమ్మత్తులు చేయించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాలలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ఫీవర్ సర్వే నిర్వహించి, విష జ్వరాలతో బాధపడే వారిని గుర్తించి, వారికి మెరుగైన చికిత్స అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికమంది ప్రజలు జ్వరాలతో బాధపడుతూ ఉంటే ఆయా గ్రామాలలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరదల కారణంగా త్రాగునీరు కలుషితమై వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నదని, కావున త్రాగునీరు క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలన్నారు. పశువులు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర పరిస్థితిలో ఉన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ముంపు గ్రామాలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మండవల్లి: బైరవపట్నం గ్రామం శుభం ఫంక్షన్ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రం లో ముంపుకు గురైన 400 గ్రామాలకు రూ.1లక్ష చొప్పున నష్ట పరిహారం ప్రకటించారు. దానిలో భాగంగా సోమవారం మండవల్లి మండలంలో పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాకలంక, కొవ్వాడలంక, మణుగునూరు,గ్రామాలకి రూ.1లక్ష చొప్పున మంజూరాయిన చెక్కులను ఆయా గ్రామ సర్పంచులకు, పెద్దలకు, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, పంపిణీ ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,చాపరాల దుర్గాప్రసాద్, సజ్జ సురేష్ బాబు (బాబి) కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - ముదినేపల్లి : భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకుం టుందని రైతు విభాగ టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు చలసాని జగ న్మోహన్ రావు అన్నారు. మండ లంలో భారీ వర్షాల కారణంగా ముంపు బారిన పడిన వరిపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా ముదినేపల్లి మండలంలో వరి సాగు ఉందన్నారు. పొలాల్లో నీటిని బయటకు తరలించిన నాలుగు రోజుల తరువాత పరిస్థితులను బట్టి నష్టం అంచనాలు వేయడం జరుగుతుందన్నారు. పొలాల్లో నీటిని తక్షణం బయటకి తరలించాలి ఏవో వేణుమాధవ్ తెలిపారు. నీరు బయటికి తరలించిన అనంతరం ఎకరాకు 25 కేజీల చొప్పున యూరియా, పొటాష్ కలిపి చల్లుకోవాలని తెలిపారు.

ప్రజా ప్రతినిధులకు సత్కారం

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో గెలు పొందిన ప్రజా ప్రతినిధులకు గౌరవ ఆత్మీయ సత్కార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ లతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులకు సన్మానం చేశారు. కార్యక్రమానంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా జిల్లా అభివృద్ధికి తాము కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలక వర్గం సభ్యులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

పంచాయతీలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పాలకొల్లు : రాష్ట్రంలో 400 పంచాయతీలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా యలమంచిలి మండలంలోని 10 ముంపు గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.1లక్ష చొప్పున 10 చెక్కులను పంచాయతీలకు అందజేసే కార్యక్రమం సోమవారం యలమంచిలి గ్రామంలో శ్రీఉమా నరసింహ కళ్యాణ మండపంలో జనసేన మండల అధ్యక్షుడు యలమంచిలి సత్య వరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ప్రముఖ సినీ నిర్మాత, జనసేన సీనియర్ నాయకులు బన్నీ వాసు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు టిడిపి,జనసేన,బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రాజుపాలెం ఏలేరు కాలువకు గండి

- బిక్కు బిక్కు మంటున్న పరివాహక ప్రాంతాలు
- గండికి అడ్డంగా ఇసుక బస్తాలు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపునీరు ఏలేరు రిజర్వాయర్‌లోకి అధికంగా రావడంతో దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ఏలేరు ఆయకట్టు ప్రాంతాల్లో ప్రజలు బిక్కు బిక్కుమంటున్న పరిస్థితి నెలకొంది. ఏలేరు రిజర్వాయరు నుండి వదిలిన నీటి ఉధృతికి కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద గండి పడింది. అనేక పంట పొలాలు నీట మునిగాయి. గ్రామంలో లోతట్టు ప్రాంతాల్లోకి సైతం నీరు వచ్చి చేరింది. గండిపడిన ప్రాంతాన్ని పెద్దాపురం ఆర్డీఓ జె సీతారామారావు పరిశీలించి గండికి ఇసుక బస్తాలు వేయించారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన నేతలు : ఏలేరు కాలువ చెంతన ఉండే గోనేడ, తామరాడ, రామచంద్రపురం, వేలంక, రాజుపాలెం గ్రామాలను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు. రాజుపాలెం లోతట్టు కాలనీల్లోకి నీరు చేరడంతో ఆ కాలనీ వాసులను నవీన్ పరామర్శించారు. అలాగే నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అలాగే మాజీ మంత్రి, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తోట నరసింహం పరిశీలించి పంటలు నీట మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఏలేరు డ్రైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - పెదపూడి : పదిహేను రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెదపూడి మండలం అచ్యుతాపురత్రయం వంతెన వద్ద ఏలేరు డ్రైన్‌లో వరద ఉధృతి, పేరుకుపోయిన గుర్రపు డెక్కను అధికారులతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. సోమవారం పరిశీలించిన ఎమ్మెల్యే వరద ఉధృతి వలన ఏలేరు డ్రైన్‌లో ఆరుచోట్ల పడిన చిన చిన గండ్లు పూడ్చి, గుర్రపు డెక్కను తొలగించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

కొండ గోదావరి వరదతో రాపాక నల్లొండ రోడ్డు బంద్

విశాలాంధ్ర - సీతానగరం: కొండ గోదావరి వరదతో రాపాక నల్లొండ రోడ్డు బంద్. మండలంలో రాపాక పంచాయితీ నుండి నల్లొండ, కేశవరం వెళ్లే రహదారి పైకి కొండ గోదావరి చేరడంతో సోమవారం పంచాయితీ, రెవెన్యూ అధికారులు తహశీల్దార్ ఏ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాపాక గ్రామ శివారులో బార్ కెడ్లను ఏర్పాటు చేసి రోడ్డు పై రాకపోకలను నిలిపివేశారు. ఎగువ మండలాలు అయినా గోకవరం, కోరుకొండ, రంపచోడవరం అధిక వర్షపాతం నమోదు కావడంతో కొండ గోదావరి పొలాలు నుండి రోడ్డు పై కి చేరింది దీనితో అధికారులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా రాకపోకలను నిలిపివేశారు. కావున మండల ప్రజలు ఈ రోడ్డు పై వరద ఉధృతి తగ్గే వరకూ వేరే రహదారి నుండి రాకపోకలు సాగించాలని అధికారులు కోరుతున్నారు.

ఆదిత్య యూనివర్సిటీ సివిల్ విభాగం ఆధ్వర్యంలో "జియో వాల్ "పేరిట పోటీ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "జియో వాల్ " పేరిట పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సదస్సుకు షేక్ ఖదీర్, టెరిటోరియల్ మేనేజర్ ఫర్ టెక్నికల్ అండ్ కస్టమర్ సొల్యూషన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్, రాజమండ్రి వారు ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమ కో ఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి రామ్‌సాగర్, వ్యవహరించారు. సివిల్ విభాగాధిపతి డా బి రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా ఆనంద కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ పోటీలో 15 జట్లు పాల్గొన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలి చిన టీమ్‌లకు రూ.3,000, రూ.2,000, రూ.1,000 నగదు బహుమతులు అందజేశారు.

వరద ముంపుతో రైతన్నల బెంబేలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న ఏలేరు కాలువ
- కాండ్రకోటలో దబ్బ కాలువ గట్టుకు గండి
- ఐదు గ్రామాల రైతులకు తప్పని ఇక్కట్లు
- నీట మునిగిన 400 ఎకరాల వరి పంటలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జేసీ రాహుల్ మీనా, ఆర్డీఓ జేవీఎస్ రామారావు

విశాలాంధ్ర - పెద్దాపురం : ఏలేరు ప్రాజెక్ట్ నుంచి సుమారు 20వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో పెద్దాపురం మండలంలోని ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆదివారం రాత్రి మండలంలోని కాండ్రకోట దెబ్బ కాలువ తాత్కాలిక బ్రిడ్జికి గండి కాండ్రకోట కట్టమూరు. తూర్పుపాకల. జె తిమ్మాపురం గ్రామాల రైతుల రాకపోకలు పడడంతో నిలిచిపోయాయి. ఆ గ్రామాలతో పాటు వడ్లమూరు, పులిమేరు తాటిపర్తి గ్రామాల్లో సుమారు 400 ఎకరాలు వరి పంటలు, కాలువను అనకుని ఉన్న కాలనీలు ముంపుకు గురైయ్యాయి. విషయం తెలుసుకున్న పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు స్థానిక తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఇరిగేషన్ ఏఈ వీరబాబు, ఎస్ఐ మౌనికలతో కలిసి గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు రెవిన్యూ, ఇరిగేషన్ సిబ్బంది ఏటిపట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.'జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సోమవారం దబ్బకాలువను పరిశీలించారు. పెరుగుతున్న వరద ఉధృక్కికి ప్రాణ నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 150 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు జేసీ రాహుల్ మీనా తెలిపారు. గంటగంటకు పెరుగుతున్న వరద నీటిని దృష్టిలో పెట్టుకుని ఏలేరు కాలనకు అనుకుని ఉన్న ఆయా గ్రామాల ప్రజలను సురక్షత ప్రదేశాలకు తరలించేదుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.

వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో వరద ప్రభా విత ప్రాంతాన్ని సోమవారం రాజమహేంద్ర వరం సబ్ కలెక్టర్ శివ జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లా డుతూ మండల, గ్రామ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గం పేట : లోతొట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే దుకు ప్రభుత్వ యంత్రాంగం అప్ర మత్తంగా ఉందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు తెలిపారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 24.11 టీఎంసిలు కాగా, సోమవారం సాయంత్రానికి 23.19 టిఎంసిలకు చేరింది. దీంతో దిగువ ప్రాం తాలకు నీటిని విడుదల చేశారు. 25,275 క్యూసెక్కుల నీటిని రిజర్వాయర్ నుండి విడుదల చేయడంతో మండలంలో మామిడాడ ఇర్రిపాక గ్రామాల చెం తకు చేరింది. ఇర్రిపాకలో ఏలేరు కాలువ ప్రక్కనే ఉన్న ఆల యాల వెట్కపు నీరు రాకుండా ఉండేవిధంగా ఎమ్మెల్యే నెహ్రు గట్టు వేయిం చారు. ఐనా గట్టు ప్రవాహ దాటికి తట్టుకోలేక పోయింది. గట్టు కొట్టుకు పోయి నీరు ప్రవహిం చింది. ఆ ప్రాంతాన్ని డిఆర్‌డిఏ పిడి సిహెచ్ రమణి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షా ప్రభావం వలన ఏలేరు రిజర్వాయర్‌లో సుమారు 38వేల క్యూసెక్కులు నీరు నిల్వ ఉందని రిజర్వాయ రును సంరక్షించుకునేందుకు నీటిని బయటకు వదలుతున్నామన్నారు. సోమవారం 25,275 వేల క్యూసెక్కులు నీటిని బయటకు విడుదల చేశామన్నారు. వాతావరణ ప్రభావాన్ని బట్టి సుమా రు 30 వేల క్యూసెక్కుల వరకు నీటిని బయటకు విడుదల చేయవలసిన పరి స్థితి ఏర్పడు తుందన్నారు. ఏలేరు కాలువ పరిధిలోని లోతట్టు ప్రాం తాల ప్రజలందరూ సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని నెహ్రూ కోరారు.

రాజోలు శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : పీడీఎస్‌యూ డిమాండు

విశాలాంధ్ర - అమలాపురం : వేలాది రూపాయలు ఫీజులు పేరుతో దోచుకుంటూ విద్యార్థుల మధ్య సంఘర్షణ సమస్యలు పరిష్కరించకుండా ఒక కులానికి వత్తాసు పలుకుతూ దళిత విద్యార్థుల పట్ల కుల వివక్షత చూపుతూ కుల ఘర్షణలకు రెచ్చగొడుతున్న రాజోలు శ్రీ చైతన్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలని సమగ్ర విచారణ జరిపి దళిత విద్యార్థి పై దాడి చేసిన రాజోలు శ్రీ చైతన్య కళాశాల ఏవో పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ సాపే రమేష్ డిమాండ్ చేశారు.

వరద సాయానికి బ్రాహ్మణుల చిరు ప్రయత్నం

విశాలాంధ్ర - కాకినాడ : విజయవాడలో ఇటీవల సంభ వించిన వరదలకు సర్వంకోల్పోయిన వారికి సహాయం చేయా లన్న సత్‌భావనతో కాకినాడ బ్రాహ్మణ అభి వృద్ధి సమాఖ్య సేవా సంఘ వినూత్న రీతిలో కార్యక్రమాన్ని రూపొందించిందని సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి తెలిపారు. సంఘ ముఖ్య సలహాదారులు, గౌరవాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో సమీక్షించి అనంతరం సమాజంలో తమకున్న పరిచయాలతో విరాళాలను సేకరించాలని నిర్ణయించు కున్నామని అయితే దానికి జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని మూడురోజుల పాటు నగరంలో ఈకార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. కాకినాడ మెయిన్ రోడ్, జగన్నాధపురం, ఇంద్రపాలెంలలో వీటికోసం ఏర్పాటు చేసిన హుండీల ద్వారా విరాళాలను సేకరిస్తామని నాలుగవ రోజున ఈ హుండీలను జిల్లాకలెక్టర్‌కు అందచేస్తామన్నారు. కలెక్టర్ చేతులమీదుగా హుండీలను ఒపెన్ చేసి వచ్చిన మొత్తాన్ని వారి ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి సహాయనిధికి పంపిస్తామన్నారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమానికి నగరంలో వున్న అన్ని బ్రాహ్మణ సంఘాలను ఆహ్వానించదలిచామని చెప్పారు. విజయవాడ విపత్తు సమస్యని సకాలంలో నివారించి ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీనారాచంద్రబాబు నాయుడు సేవలు ప్రసంసనీయమని అన్నారు. జీయర్ స్వామిజీలు సైతం సిఎమ్ కృషిని శ్లాఘించడం గొప్పవిషయని అన్నారు. విజయవాడ ప్రజలు త్వరగా కోలుకోవాలని మేము అర్చించే దేవుళ్ళను కోరుకుంటున్నామని పసుమర్తి అన్నారు. తొలుత కాకినాడలో ఈకార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి జిల్లాలో మిగిలిన ప్రాంతాలలో అక్కడి బ్రాహ్మణ సంఘాలతో కలిసి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ఆలోచన ఉందన్నారు. ఎంతవీలుంటే అంత సహాయాన్ని అందించాలన్నదే తమ ఆశయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించదలిచామన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

రైతులు ఆందోళన పడొద్దు

- కొద్దిపాటి జాగ్రత్తలతో మాగుడు నివారణ
- ముంపు పొలాలను పరిశీలించిన ఏరువాక అధికారులు



విశాలాంధ్ర - రాజానగరం : నీట మునిగిన వరి పంట పొలాల్లో అక్కడక్కడ మాగుడు తెగులు సోకినట్లు గుర్తించమని,దీనిపై రైతులు ఆందోళన పడవద్దని ఏరువాక తూర్పు గోదావరి జిల్లా కో-ఆర్డి నేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం పోలీసు స్టేషన్ పరిధిలోని కోలమూ రు గ్రామంలో అలాగే కడియం మండలాల్లో నీట మునిగిన వరి పొలాలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, అధి కారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో మాగుడు తెగులు కనిపించడనీ, ఇటీవల వర్షాలతో నీ నిండిన వర్షపు నీరు బయటకు పంపే మార్గాలు అన్వేషించలను పోకపోవడం వల్ల వరి పొలం అక్కడక్కడా పంట మునిగిన చోట ముంపు నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకో వాలి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా ముఖ్య వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, వ్యవసాయ అధికారులు ఏ.భీమ రాజు, ద్వారాకాదేవి, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ సర్వే నిలిపివేయాలి

- సర్వేపై గ్రామస్తులు అభ్యంతరం
- కొత్త సర్వే వల్ల తీవ్రంగా నష్టపోతామని ఆందోళన
- న్యాయం చేయాలని కలెక్టర్‌కి వినతి

విశాలాంధ్ర - మామిడికుదురు : నగరం గ్రామంలో రైల్వే లైన్ నిర్మాణ పనుల కోసం సర్వే చేస్తుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రామంలోని మల్లాయిపాలెం వద్ద సర్వే నిర్వహిస్తున్న అధికారుల వద్దకు భారీగా చేరుకుని అధికారుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 2004 సంవత్సరంలో చేసిన సర్వే ప్రకారం రైల్వే లైన్ నిర్మాణం చేయాలి కానీ కొత్త సర్వేలు చేపట్టి జనావాసాలు, సారవంతమైన వ్యవసాయ భూములు మీదుగా రైల్వే లైన్ నిర్మాణం చేపడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. పాత లైన్ విడిచిపెట్టి కొత్త లైన్ సర్వే చేస్తున్నారనీ, కొత్త లైన్ ప్రకారం నగరం గ్రామంలో సుమారు 73 ఎకరాల పంట భూములు, దానికి ఇరు వైపుల వందలాది ఎకరాల సారవంతమైన భూములు సుమారు 4కి.మీల మేరకు నష్టం జరుగుతుందనీ, సుమారు 4 కి.మీల పరిధిలోని 4 ఆర్ ఆండ్ బి రోడ్లు, జాతీయ రహదారి, గ్రామ పంచాయతీ సిసి రోడ్లుపై రైల్వే లైన్ వెళ్ళడం వల్ల ఇబ్బందులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రకారం గ్రామంలో 6 రోడ్లుకు క్రాస్ జరగడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది చెందుతారనీ నగరం గ్రామంలో అధిక సంఖ్యలో నివాసాలు నష్టపోతున్నారనీ ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం సర్వే పనులు తక్షణమే నిలిపివేయాలని, పాత అలైన్మెంట్ ప్రకారమే రైల్వే లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ నగరం సర్పంచ్, మామిడికుదురు మండలం సర్పంచ్ సమాఖ్య అధ్యక్షురాలు జాలెం రమణ కుమారి, టీడీపీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు, ముఖరం హుస్సేన్, కోళ్ళ సురేష్ బాబు తదితరులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.

మెహర్‌కు కాలికట్, బిఆర్క్ , ఆర్కిటెక్చర్ ఈ భాగంలో రెండోస్థానం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలంలో పల్లంట్ల గ్రామం విద్యార్థి బలుసు మెహర్ శ్రీ రామకృష్ణ మహత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్, బిఆర్క్ , ఆర్కిటెక్చర్ ఈ భాగంలో ద్వితీయ శ్రేణి సాధించారు. సెప్టెంబర్ 7వ తేదీ నిర్వహించిన 20వ కాన్వకేషన్ లో ఎన్ఐటి డైరెక్టర్స్ , హెచ్ఓటి పట్టా అందించి వారిని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం చేసి ఆర్కిటెక్చర లో జాతీయస్థాయిలో మొదటి స్థానంలో ఉన్న ఎన్ఐటి, కాలికట్‌లో మెరిట్ తో ఫ్రీ సీట్ దక్కిం చు కొని ఐదు సంవత్సరాలు కోర్స్ పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులను గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు

భరత్‌ను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి శివారు కొత్తూరుకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కర్రి అచ్యుత రామారెడ్డి కుమారుడు భరత్ రెడ్డి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్ కి రూ.50 వేలు డిడి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి అందచేశారు. తన పుట్టినరోజుని పురస్కరించుకుని రామవరంలో తన తండ్రి అచ్యుత రామారెడ్డి రూ.50 వేల డిడి వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, ఒగిరెడ్డి సత్తి బాబు ఉన్నారు.

ఘనంగా నరసింహారావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త తాడి నరసింహారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గోలకోటి దొరబాబు, గోదాసి పుండరీష్, విల్లా వీరస్వామి నాయుడు, బాలకృష్ణ, బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, ముమ్మిడి వరం నియోజకవర్గం ఇంచార్జ్ గొల్లపూడి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులకు శ్రీమంతాలు

విశాలాంధ్ర - రావుల పాలెం : మండలంలోని గోపాలపురం గ్రామంలో పౌష్టిక మాసోత్సవం సంద ర్భంగా అన్నప్రాసన, శ్రీ మంతాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైగాపుల గురవయ్య నాయుడు, తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు ఓదూరి శివ, అంగన్వాడీ కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో ఆరోగ్యవంతమైన పంటలు

ప్రకృతి వ్యవసాయ కిట్స్ పరిశీలించిన డీపీఎం ఎలియాజర్

విశాలాంధ్ర - కరప : కరప మండలం పెద కొత్తూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పనితీరును డిపిఎం ఎలియాజర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ చూపాలని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన పంటలతోనే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడుతూ ప్రకృతి వ్యవసాయ పంటలను పండించాలని ఆయన కోరారు. పెదకొత్తూరు గ్రామంలో ం2ం రైతులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపిఎం పాల్గొని ద్రవ జీవామృతం కిట్లను పరిశీలించి ప్రకృతి వ్యవసాయ సేద్యం చేస్తున్న రైతులకు ద్రవ జీవామృతం ప్రయోజనాలు వివరించారు. రైతులు తమ పొలం గట్లపై కూరగాయలు మొక్కలు, కంది మొక్కలు, బెండ నాటుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిని రక్షించిన పోలీసులు

విశాలాంధ్ర - ఆలమూరు : మానసిక స్థితి సరిగా లేక ఆత్మహత్య చేసుకునేందుకు జొన్నాడ, రావులపాలెం గౌతమి గోదావరి వంతెన వద్దకు వచ్చిన కడియం మండలం పొట్టిలంక గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి మణి కుమార్ (28) అనే వ్యక్తిని ఆలమూరు పోలీసులు రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు ప్రకారం మణికుమార్‌కు మానసిక స్థితి సరిగా లేక గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో గోదావరి వంతెన పై కాలినడకన సంచారిస్తుండగా విషయం తెలుసుకున్న రూరల్ సిఐ విద్యాసాగర్ హైవే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించారు. స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నెహ్రూ, హైవే పోలీస్లు వెన్నేటి సాయికుమార్, జివిఎస్ఎన్ మూర్తి కలిసి పరిసర ప్రాంతాలను గాలించి ఆత్మహత్యకు యత్నిస్తున్న వ్యక్తిని అడ్డుకున్నారు. పోలీసులు అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సిఐ విద్యాసాగర్‌కు, ఆలమూరు పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సానా సతీష్‌బాబు సారధ్యంలో ఆంధ్రా క్రికెట్ అభివృద్ధి

హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రా కాపు సద్భావన సంఘ

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల జరిగిన ఆంధ్ర క్రికెట్ సంఘం ఎన్నికల్లో సానా సతీష్ బాబు కార్యదర్శిగా ఏకగ్రీ వంగా ఎన్నికైనందుకు వారికి ఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, సంఘ ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాసు, అధ్యక్షులు బసవా ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేసారు. సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి ఎసుదాసు మీడియాతో మాట్లాడుతూ సానా సతీష్ బాబు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వకారణం, కష్టపడే మనస్తత్వం ఉన్న సతీష్ బాబు ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ సంఘం దేశ వ్యాప్తంగా మంచి పేరు సంపాదించడం తద్వారా మన ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ మ్యాచ్చులు ఆడించాలని తద్వారా క్రికెట్ ప్రేమికుల హృదయాల్లో సానా సతీష్ బాబు ఉంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాధవరపు పట్టాభిరామయ్య, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, రంగనాయకులు, దామిశెట్టి శ్రీనివాస్, బిందాన సురేష్ పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కొత్త రేషన్ కార్డులు కోసం కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వంపై అర్హులైన కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. మూడు నెలలైనా రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రకటించకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ముడిపెట్టడంతో తాము అనేక ఇక్కట్లు పడుతున్నామని, బయట మార్కెట్లో రేషన్ కొనుగోలు చేయలేక ఆర్థికంగా బాధపడుతున్నామని వారు వాపోతున్నారు. రేషన్ కార్డులు లేక అర్హులైన అనేకమంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సైతం నెలవారీ పెన్షన్లు తీసుకోవడానికి ఆటంకమై దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ఒంటరిగా జీవనం గడిపే వారికి రేషన్ కార్డు ఇవ్వమని గత ప్రభుత్వం పెట్టిన నిరంకుశ నిబంధన ఆ వరాలకు శాపంగా మారిందనే చెప్పాలి. ఏడాదిగా రేషన్ కార్డులు మంజూరు కూడా నిలిచిపోయింది. దీంతో కొత్తగా వివాహమై ఉమ్మడి కుటుంబం నుండి విడిపోయి కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుందామంటే గ్రామ వార్డు సచివాలయాలలోఎన్నికల ముందే ఆన్లైన్ నిలిచిపోయింది. కనీసం పాత రేషన్ కార్డులు వేరే గ్రామానికి బదిలీలు, కుటుంబ సభ్యులు చేర్పులు, తొలగింపులు, పేర్లలో తప్పులు సరి చేసుకోవడం వంటి సేవలు కూడా నిలిపివేయడంతో ప్రజలు మీ సేవ కేంద్రాలు, సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు దేవుడెరుగు కనీసం పాత కార్డులలో చేర్పులు మార్పులు చేసుకోవడానికి అయినా ప్రభుత్వం ఆన్లైన్ సేవలను పునరుద్ధరించకపోవడం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం అనర్హులు నెపంతో అర్హులైన వారి రేషన్ కార్డులు కూడా తొలగిస్తారేమోనని భయం కూడా ప్రజలను వెంటాడుతోంది. దీనికి తోడు కొత్త కార్డులు మంజూరు జాప్యం వారిని మరింత కుంగతీస్తోంది. గత టిడిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో జారీ అయిన రేషన్ కార్డులు రంగుతో పాటు ప్రస్తుతం మారుస్తారని తెలుస్తోంది. గత టిడిపి ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డులు పొందాలన్నా, వాటిలో చేర్పులు మార్పులు చేసుకోవాలన్నా మీ సేవ కేంద్రాల్లో సునాయసంగా పనులు పూర్తయ్యేవని, నేడు జగన్ సచివాలయాలు పుణ్యమా అంటూ రేషన్ కార్డులకు లేనిపోని నిబంధనలు పెట్టి నానా ఇక్కట్లు పాలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ ప్రక్రియ, చేర్పులు మార్పులు వంటి పనులకు నిబంధనలు సడలించి సజావుగా సాగేలా మీ సేవ కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ద్వారా వేగంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

వరద బాధితులకు తారక్ సంక్షేమ సేవా సంఘం సాయం

విశాలాంధ్ర - పిఠాపురం : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తారక్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పిలుపుమేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి ఎన్టీఆర్ ఫ్యాన్స్ నిత్యవసర వస్తువులు సమకూర్చుకొని విజయవాడ తీసుకెళ్ళారు. తారక్ సంక్షేమ సేవసంఘం తూర్పు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ రాయుడు బాబ్జి, సెక్రె టరీ కడి యం శివ నాయుడు, తారక్ సంక్షేమ సంఘం ప్రెసి డెంట్ గ్రూప్ శీను, సెక్రెటరీ శివ నాయుడు, ఉమ్మడి జిల్లా మీడియా కన్వీనర్ నల్లమిల్లి అర్పణ కుమార్, పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ గోవింద్, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కరప : కరప మండలం అంబేద్కర్ యువజన సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శాశ్వత కమిటీ ఆధ్వ ర్యంలో ఏక గ్రీవంగా తీర్మానించి సోమవారం ఎన్నుకోన్నట్లు మాజీ అంబేద్కర్ యువజన సేవాసంఘం అధ్యక్షులు చిన్న వెంకటేశ్వరరావు పేర్కొ న్నారు. గౌరవ అధ్యక్షులుగా, పులపకూర శుభ మహేష్, దాలిపర్తి శ్రీని వాస్, అధ్యక్షులుగా గుబ్బల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా మొసలి శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా పత్తిపాటి బుల్లి రాజు, జాయింట్ సెక్రటరీ గా గుబ్బల సురేష్, ట్రెజరీ రొక్కల తారకేష్, కో ట్రెజరీ పొట్టకాయల వీరబాబు, సభ్యులు సవిలే రాజేష్, సాదే వీరరాఘవులు, వింత సురేష్, మారెళ్ళ వెంకటరమణ, వజ్రపు కామేశ్వరరావు, బూసి సత్యనారా యణ, గుబ్బల రాజు, బల్ల ఉదయ్ కుమార్, గోవిందు, గొల్ల సురేష్, మం దనక్క జగ్గారావు, పట్టా కృపారావు, పశ్చిమాల రాజీవ్ పాల్గొన్నారు.

అగ్నిబాధిత కుటుంబానికి శ్రీస్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఏలే శ్వరం : మండలంలోని సి రాయవరం గ్రామానికి చెం దిన దుందుర్తి సూరిబాబు ఇల్లు కొన్ని రోజుల క్రితం అగ్నికి ఆహుతి అయింది. గ్రామస్తుల సమాచారంతో శ్రీస్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్ఎస్ఆర్)కు విషయం తెలియడంతో సోమవారం శ్రీనివాసరావు అమ్మాయి స్ఫూర్తి నైనిత మొదటి పుట్టినరోజు సందర్భం గా ఏర్పాటు చేసిన శ్రీస్ఫూర్తి ఫౌండేషన్ సహాయనిధి బాక్సులలో దాతలు వేసిన నగదు, ఏలేశ్వరం స్థానిక యువత ఆర్థిక సహకారంతో మొత్తం రూ. 25140 సోమవారం శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు శ్రీ యువసేన స్వచ్ఛంద సేవ సంఘం వ్యవస్థాపకులు దా సతీష్ పుట్టిన రోజు సందర్భంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఏలేశ్వరం గ్రామ యువత ఈపు రాము, ఇసరపు పోతురాజు, ఇసరపు శివ, కూరాకుల చంటి, దేవర రమణ, లోగేష్ వెంకటేష్, సామన శ్రీనివాస్, లక్ష్మణ్, వీరబాబు, పంచదార్ల శివ, ఫౌండేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, శ్రీను, నాగదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి జ్యోతి

విశాలాంధ్ర - ఏలేశ్వ రం : మండలంలోని 304 హెక్టార్లలో పంటలు నీట మునిగాయని మండల వ్యవ సాయ అధికారి జ్యోతి తెలి పారు. వరద ప్రభావిత ప్రాం తాలైన యర్రవరం, తిరుమాలి గ్రామాలను సోమవారం ఆమె సందర్శించి రైతులకు వరదల ప్రభావం వల్ల పంటలకు పాడవకుండా ఉండేందుకు రైతులకు పలు సలహాలు సూచనలు అందచేశారు. డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసే అవకాశం ఉందని ఆమె రైతులకు వివరించారు.

అవాస్తవాలు నమ్మకండి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు

విశాలాంధ్ర - రాజానగరం : కొంతమంది ఆక తాయిలు తమ ప్రాంతంలో చిరుతపులి అక్కడ ఉంది, ఇక్కడ ఉందంటూ సోషల్ మాధ్యమాలు ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపర మైన,శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీని వాసు హెచ్చరించారు.రాజానగరం మండలంలోని దివాన్ చెరువు అటవీశాఖకి చెందిన ఫారెస్ట్ అకాడమి కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సోమవారం సంద ర్శించారు. దీనిలో భాగంగా చిరుతపులిని పట్టుకునేం దుకు అటవీ శాఖ అధికారులు చేపడుతున్న చర్యలను స్పెషల్ డి ఎఫ్వో హిమ శైలజా, డిఆర్వో వి.పద్మావతి కలిసి ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ దివాన్ చెరువు అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతను బంధించి అభ్యయ అరణ్యంలో విడిచిపెట్టేందుకు జరుగుతున్న పురోగతి పనుల్లో భాగంగా తాను వచ్చినట్లు చెప్పారు. మూడు రోజులు క్రితం అభయ అరణ్యాలు నుండి దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్ కి చిరుతపులి వచ్చేసిందని,దాన్ని బందించేందుకు ఇప్పటికే అటవీ శాఖాధికారులు తొమ్మిది మంది కమిటీ తో 50 మంది అధికారులు రేయింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. అయితే గత రెండు రోజులుగా కొంతమంది ఆకతాయిలు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వాట్సప్,తదితర మాధ్యమాల్లో చేస్తున్న వదంతులను ప్రజలు నమ్మ వద్దని కోరారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రచార వీడియోలను మాత్రమే నమ్మాలని,తద్వారా ఆయా ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం తొందర లోనే చిరుతను పట్టుకుందని ధీమా వ్యక్తంచేశారు. ఇకనైనా అధికారులను ప్రశాంతంగా వారి పనివారిని చేసుకొనివ్వాలని తెలిపారు.

నామవరం శాటిలైట్ సిటీ కూడలి వద్ద చిరుత పులి సంచరిస్తుందంటు అసత్య ప్రచారాలు చేసిన అక్కడి యువకులను వాట్సప్ ఆధారంగా గుర్తించిన బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథ్ గుర్తించారు.దీనిలో భాగంగా ఇంటర్ చదువుతున్న నలుగురు యువకు లను వారి తల్లితండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురయ్యే విధంగా తప్పుడు ప్రచా రాలు చేయవద్దని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసమావే శంలో ఇంచార్జీ రేంజర్ చల్లా శ్రీనివాస్, ఎఫ్ఎస్వో శివ ప్రసాద్, ఎఫ్బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలయాపన వల్లే ఈ దుస్థితి : సూర్యచంద్ర

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : ఏలేరు ఆధునీ కరణ చేయకుండా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు కాలయా పన చేయటం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని ప్రజా పోరాట నాయకుడు పాఠంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. ఏలేరు కాలువ ఉధృతి నీటికి మునిగిన కిర్లంపూడి మండ లంలోని ఎస్ తిమ్మాపురం, శృంగ రాయునిపాలెం, భూపాలపట్నం, ముక్కొల్లు, రాజు పాలెం, రామకృష్ణాపురం, కృష్ణవరం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వంతు బాధ్యతగా ముంపు గ్రామాలలో ఉన్న ప్రజలను అప్ర మత్తం చేస్తున్నామని, బాధితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చైతన్య పరుస్తు న్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నికలప్పుడు, శంకుస్థాపనలకే పరిమితమై కాలయాపన చేసి రైతులను, ప్రజలను మోసం చేశారన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వంలో ఏలేరు ప్రాజెక్టు ఆధునీకరణ జరగాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - తాళ్ళరేవు : తాళ్ళరేవు మండలం జార్జీపేట గ్రా మంలోని ఇందన సత్య నారాయణ ఇల్లు శని వారం విద్యుత్‌షార్ట్ సర్క్యూ ట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఆ బాధితులకు మన హెల్పింగ్ టీమ్ ఒక నెలకు సరిపోయేలా నిత్యావసర వస్తువులు, 25కేజీల రైస్ బ్యాగ్, కాయగూరలు, బ్రెడ్ ఇతర అవసర వస్తువులను అందజేశారు. ఇందుకు సహకరించిన దాతలకు తాళ్ళరేవు హెల్పింగ్ టీమ్‌కి స్థానిక గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ టిమ్ సభ్యులు రెడ్డి మణికంఠ, గంజా మణికంఠ, సూరంపూడి కుమార్, శ్రీపాదం వల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కమిషనర్‌గా టీకే సుధాకర్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థలోని అన్ని శాఖల అధికారులతో కలిసి నగరాభి వృద్ధికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ టీకే సుధాకర్ అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషన ర్‌గా టీకే సుధాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కాకినాడ నగరపాలక సంస్థ కార్య దర్శిగా పని చేశారు.

ప్రజారోగ్య పరిరక్షణలో నేను సైతం
టీడీపీ సీనియర్ నాయకుడు కొర్లపాటి అన్నవరం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజారోగ్యాన్ని పరిరక్షించ డంలో నేను సైతం అండగా ఉం టానంటూ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్లపాటి అన్న వరం తమ వితరణను చాటుకు న్నారు. ఇందులో భాగంగా మండ లంలోని పెద్దాపురం ఎలిమెంటరీ పాఠశాలల వద్ద గ్రామములోని ప్రతి కుటుంబానికి రెండు వేలు దోమతెరలు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో అన్నవరం మాట్లాడుతూ మూడు నెలల నుండి విస్తారంగా వర్షాలు పడు తున్న సందర్భంలో గ్రామములో దోమల ఉధృతిని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించుటలో భాగంగా సుమారు 30 వేల రూపాయలు విలువ గల దోమతెరలను అందజేశామన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆలోచనల మేరకు గ్రామంలో పలు ప్రాంతాలలో దాతృత్వపు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దోమతెర్లను గృహాలలో సద్వినియోగం చేసుకొని దోమలబారి నుండి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకిపోసే రావు, జగతా శ్రీనివాసరావు, సనపల రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి

- సుబ్బారెడ్డి సాగర్ ఏటి కాలువ పరిశీలనలో జేసీను కోరిన గ్రామస్థులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సోమవారం ప్రత్తి పాడు మండలం వేములపాలెం నుండి పెద్దిపాలెం వెళ్లే రోడ్డులో గల సుబ్బారెడ్డి సాగర్ ఏటి కాలువ ఉధృతం గా ప్రవాహాన్ని జేసీ పరిశీలించారు. గ్రామస్తులు వంతెన నిర్మించాలని జేసీని కోరారు. జేసీ వెంట ప్రత్తిపాడు తహశీల్దార్ ఎం సూర్య ప్రభ, నీటిపారుదల శాఖ జేఈ ఇబ్రహీం, వీఆర్వోలు దుర్గాప్రసాద్, కాసు లమ్మ, గోకవరం సర్పంచి వనపర్తి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు లొండ లోవరాజు ఉన్నారు. కొన్ని రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల్లో నీరు జలాశయాలకు చేరి సుబ్బా రెడ్డి సాగర్, చంద్రబాబు సాగర్లు నిండుకుండలా తయారయ్యాయి. ఈ జలాశయాల్లోని అదనపు నీటిని దిగువ ప్రాంతాలకు అధికారులు విడుదల చేశారు. మండలంలో ప్రధాన జలాశయం సుబ్బారెడ్డి సాగర్ నుండి వరద నీరు దిగువ ప్రాంతానికి భారీగా తరలి రావడంతో వేములపాలెం వద్ద ఏటి కాలువఉధృతంగా ప్రవహిస్తుంది. స్థానిక వంతెన పైనుండి సుమారు అయిదు అడుగుల నీరు ప్రవహించడంతో నాలుగు రోజులుగా గిరిజన ప్రాంతాలకు, మైదాన ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గిరిజనులు మైదాన ప్రాంతాలకు నిరంతరం నిత్యావసర వస్తువులు, వైద్య సౌకర్యం, ఇతర అవసరాలకు వస్తుంటారు. నాలుగు రోజులుగా రాకపోకలు నిలిచి పోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందటంతో ప్రజలు, గర్భిణీ స్త్రీలు అధిక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వేములపాలెం వద్ద లోతట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రం నీటమునిగింది. వెంటనే గిరిజన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను అధిగమించేలా వంతెన నిర్మాణం చేపట్టాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- పారిశుద్ధ్యం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి
- సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి
- సమనస గురుకుల బాలుర పాఠశాల సందర్శనలో కలెక్టర్ మహేష్‌కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : సమనస గ్రామంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాల లో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం సమనసలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యా ర్థులు చదువుకునే తరగతి గదులు, డ్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల, త్రాగునీటి ప్లాంట్లు తదితరాలను పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిశీలించారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. ఏఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నారు. సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా అని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైటిఎస్ రాజును వివరాలు అడిగారు. తరగతి గదులలోని డిజిటల్ క్లాస్ బోర్డ్‌ను పరిశీలించి విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయింది అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్న నేపథ్యంలో పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేకంగా దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైటిఎస్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక రవాణాకు లారీ యజమానులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : ఉచిత ఇసుకను వినియోగదారునికి సరసమైన రవాణా చార్జీలతో అందించేందుకు టిప్పర్లు,లారీలు యజమానులు సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని టిప్పర్లు,లారీ ఓనర్స్ అసోసియేషన్స్ తో సమావేశమై ఉచిత ఇసుక రవాణా చార్జీలను సమీక్షించారు.ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో నూతన ఇసుక పాలసీని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఉచిత ఇసుకకు ఏ ఒక్కరికి రవాణా చార్జీలు భారం కాకూడదని, అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఛార్జీలతో వెసులుబాటు కల్పించాలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి ఇసుక అందుబాటులో లేదని, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా నుండి అందుబాటులో ఉన్న ఇసుకను పొందుటకు అవకాశం ఉందన్నారు. సోమవారం సమీక్ష ద్వారా కిలోమీటర్ ఒక్కంటికి రవాణా చార్జీలను నిర్ణయించామన్నారు. జిల్లాలో టిప్పర్, లారీ ఓనర్స్ సోమవారం సమావేశంలో అంగీకరించిన చార్జీల వివరాలను ప్రభుత్వానికి ఆమోద నిమిత్తం పంపించామని కలెక్టర్ తెలిపారు. 18 టన్ను ల కెపాసిటీ కలిగిన 10 టైర్లు లారీకి 40 కిలో మీటర్ల వరకు రూ.10 లు, 40 కిలోమీటర్లు కిలో మీటర్లు పైబడి ప్రతి కిలోమీటర్ కు రూ. 8చొప్పు న, పది టన్నుల ఆరు టైర్ల లారీకి 40 కిలోమీటర్ల వరకు రూ. 11 లు,40 కిలోమీటర్ల పైబడి కిలోమీటర్ ఒక్కంటికి రూ. 8లు, నాలుగున్నర టన్నుల కెపాసిటీ కలిగిన ట్రాక్టర్ ట్రాలీకి 40 కిలోమీటర్ల వరకు రూ. 15లు, 40 కిలోమీటర్ల పైబడి ప్రతి కిలో మీటర్ ఒక్కంటికి రూ. 6లు చొప్పున సూచన ప్రాయంగా రవాణా చార్జీలను నిర్ణయించినట్టు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, జిల్లా రవాణా అధికారి పి.ఉమామహేశ్వరరావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి జి.జయ ప్రసాద్, పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా టిప్పర్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావోయి రాజా, మండలాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా సాంకేతిక అంశాలను అందిపుచ్చుకోవాలి

బీవీసీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో జేఎన్టీయూకు ప్రో వైస్ ఛాన్సలర్ కేవీ రమణ

విశాలాంధ్ర - అమలాపురం, అల్లవరం : స్థానిక ఓడలరేవు బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే సోమవారం ఘనంగా జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోనే ప్రప్రథమ ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలగా ఎంతో ఘన చరిత్ర కలిగిన. ఓడలరేవు బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల-ఓడలరేవు గత 28 సంవత్సరాలుగా తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లు విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం సాంకేతిక విద్య రంగంలో క్రమ శిక్షణతో కూడిన ఆధునిక విద్యా బోధనతో విద్యను అందిస్తుంది. ప్రతియేటా పేరొందిన ఎం ఎన్సి కంపెనీల్లో అత్యధిక ప్యాకేజీలతో ప్రాంగణ ఎంపికలు సాధిస్తున్న సంస్థగా బీవీసీ విద్యా సంస్థ పేరొందింది. పరిశ్రమల అవస రాలకు తగట్టు సిలబస్‌లో మార్పులు చేస్తూ ఆధునిక సాంకేతికత అంశాల లో విద్యార్థులకు ఎప్పటి కప్పుడు శిక్ష ణా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశం లోనే ప్రసిద్ధ్మైన ఉత్తమ కళాశా లగా పేరు గాంచింది. విదేశీ విద్యా ర్థులకు సైతం ప్రవేశాలు కల్పిస్తూ, ఎందరో విద్యార్థులకు ఉన్నత ఉద్యోగాలు కల్పి స్తూ బీవీసీ తన కీర్తిని పెంపొందించు కుంటుంది. సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైన ఇంజనీరింగ్ విద్య బిటెక్ డిగ్రీ కోర్సులో 2020 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొంది 2024లో విద్యను పూర్తి చేసుకున్నా 588 విద్యార్థినీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను , అకడమిక్ టాపర్స్‌కు మెడల్స్‌ను ఈ గ్రాడ్యుయేట్ డే కార్యక్ర మం ద్వార పట్టాలను ప్రదానం చేశారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్ర మానికి సభాధ్యక్షులుగా సంస్థ చైర్మన్ బోనం కృష్ణ సతీష్ వ్యవహరించి కళాశాల ఆవిర్భావం, సాధించిన ప్రగతిని గూర్చి తెలిపారు. ముఖ్య అతిథిగా జేఎన్టీయూకే ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కెవి రమణ మాట్లాడుతూ విద్యార్థులు కాలానుగుణంగా వచ్చే సాంకేతిక అంశాలను అందిపుచుకోవాలని, చిన్నస్థాయి ఉద్యోగాల్లో. ఉండిపోకుండా నూతన శిక్షణ ద్వారా ఉద్యోగ స్థాయిని పెంపొందించుకోవాలని సూచించారు. అతిథిగా భాస్కరరావు చీఫ్ జనరల్ మేనేజర్ డ్రిల్లింగ్ హెడ్ హెచ్ ఎస్ఇఒఎన్‌జీసీ కాకినాడ మాట్లాడుతూ బివిసి సంస్థతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసి పట్టభద్రులకు అభినందనలు తెలియ జేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర మౌళి విఎస్ఎ మాట్లాడుతూ విద్యార్దులు విద్య పూర్తి చేసి డిగ్రీ పట్టాతో పాటు ఉద్యోగ నియామక పత్రాన్ని తీసుకువెళ్ళే విధంగా కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జా మినేషన్ ప్రో బి శ్రీనివాస్ 20-24 బ్యాచ్‌కు చెం దిన విద్యార్థుల ప్రగతిని అకడమిక్ టపర్స్ వివ రాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న బీవీసీ సంస్థల అధినేత బోనం కనకయ్య, గవర్నింగ్ బాడీ మెంబెర్స్ డాక్టర్ బోనం కనక దుర్గ బోనం కృష్ణ పట్టభద్రులకు తమ అభినం ద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ప్రవీణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ టివి జనార్ధనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెపి జీఅర్ రామారావు, ఏఓఎ ప్రసాద్, డాక్టర్ ఎన్ శివ కుమార్, ప్రొఫెసర్ రమణమూర్తి, డాక్టర్ ఎ శ్రీకాంత్, డాక్టర్ బిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ మీరా షరీఫ్, ప్రొఫెసర్ దుర్గా మాధురి, ఆడ బాల రామ కృష్ణ, వాసుదేవరావు, ఏంవి సుభాష్, శ్రీ రామమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏలేరు ఆధునీకరణ శంకుస్థాపనలకే పరిమితమం

వరద ప్రాంతాల పర్యటనలో సాకా రామకృష్ణ

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం గొల్లప్రోలు పరిసరాల ప్రాంతాలంతా ఏలేరు సుద్దకాలవ ఆధునికరణ చేపట్టిని కారణంగానే వరద ముంపునకు గురయ్యి ప్రతి ఏటా పంట నష్టం, లోతట్టు ప్రాంతాల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని పిఠాపురం సీపీఐ నాయకులు సోమవారం ఏలేరు కాలువ వరద ప్రవాహాన్ని సందర్శిస్తూ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న ఏలేరు అధికరణ పరిస్థితి మారడం లేదని ఆయన మండిపడ్డారు. ఏలేరు ఆధునీకరణ శంకుస్థాపనలకే పరిమిత అవుతుందని పనులు మాత్రం చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రతిసారి వచ్చిన గ్రాండ్ఏ గోదాంకి ఏ అకౌంట్లోకి మళ్ళి ఇస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కూటమీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్‌ని ఎంతో అభిమానంతో గెలిపించుకున్నారని, ఏలేరు అధు నీకరణ పనులు పూర్తిచేసి అభిమానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

లంక గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర - కైకలూరు : భారీవర్షాలు కారణంగా సంభవిం చిన ముంపు నేపథ్యంలో ముంపు గ్రామాల బాధితులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ధైర్యం చెప్పారు. ఎగువున కురిసిన భారీ వర్షాలకు కృష్ణానది పొంగి పొర్లడంతోపాటు బుడమేరు ఉగ్రరూపం దాల్చి కొల్లేరును ముంచెత్తుతోంది. ఈ క్రమంలో కైకలూరు మండల పరిధిలోని పలు గ్రామాలు వరదముంపునకు గుర య్యాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మండలంలోనీ ముం పునకు గురైన గ్రామాల్లో వడ్లకుటి తిప్ప,పెంచికల మర్రు, పందిరిపల్లిగూడెం, శృంగ వరప్పాడు,కొల్లెటికోట గ్రామాల్లో వరదనీటిలో పర్యటించారు. బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎటువంటి ఆందోళనలకు గురికావద్దని,ప్రభుత్వపరంగా అన్ని విధా లా అండగా ఉంటామన్నారు. బాధిత గ్రామాల ప్రజలకు తాగునీరు, ఇతర వసతు లను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వరద తీవ్రతతోపాటు ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలపట్ల ప్రజలతోపాటు యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చిన నేరుగా తనతో సంప్రదించాలని అన్నారు.గ్రామాలు నుండి తిరిగి వస్తుండగా ఎంఎల్ఏ కామినేని శ్రీనివాస్ ప్రయాణిస్తున్న వ్యాన్ కొల్లేరు లోకి రోడ్డు మార్జిన్ దాటి దిగిపోవడం తో ఒక్క సారి తృటిలో పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పిల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు బలే ఏసురాజు. పూల రామచంద్రరావు (రాజీ),కొల్లి వరప్రసాద్ (బాబీ),తులసి పూర్ణ, కొల్లేటిలంక గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమించేందుకు సమాయత్తం కావాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో అధిక వర్షాల కారణంగా వచ్చే వరదలు, ఇతర సవాళ్లను అధిగమించేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమాయత్తం కావా లని ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి అధికారులకు సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఆత్రేయపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ బుజ్జి, తహశీల్దార్ రాజేశ్వరరావు మండల స్థాయి అధికారులకు గోదావరి వరదల విషయమై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ నాతి బుజ్జి, తహశీల్దార్ టి రాజేశ్వరరావు మాట్లా డుతూ అధిక వర్షాల వలన సంభవించే పరిణామాలపై అన్ని శాఖల వారిని సమన్వయం చేసుకోవాలని మండల స్థాయి అధికారులకు సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర కామవరపుకోట: కామవరపు కోట శివారు కొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబానికి దాతలు అందజేసిన ఆర్థిక సహాయాన్ని సోమవారం మృతుడు కుటుంబ సభ్యులకు అందజేసినట్లు సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు తెలిపారు. దాతల నుంచి సేకరించిన రూ.6వేల516 నగదును సాయికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు టీవీఎస్ రాజు, వడ్డేపల్లి అభిషేక్ (బుడ్డి), ప్రశాంతి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలు బలోపేతం చేస్తాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: గ్రామపంచాయ తీలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముప్పు బాధిత పంచాయతీలకు ప్రకటించిన నగదును నియోజకవర్గం లోని 31 పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు రూ.1 లక్ష చొప్పున చెక్కులను ఎమ్మెల్యే బాలరాజు పంపిణీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ క్లిష్ట సమయంలో రాజకీయాలకు తావు లేకుండా, అందరూ సహృదయంతో కష్టాల్లో ఉన్నవారికి, సహాయ పడటమే అసలైన మానవత్వం అని బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం చేయాలి : ఎస్సై

విశాలాంధ్ర , ముదినేపల్లి : వినాయక ఉత్సవాలు , విగ్రహానిమర్జనలు కమిటీ సభ్యులు ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై డి వెంకట్ కుమార్ అన్నారు. నిమజ్జనాలు గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించేలా ప్రభుత్వం మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సమావేశం రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ ఎస్ కె సుభాని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాల నిమర్జనం చేసి గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా వీఆర్వో , సెక్రటరీ , సచివాలయం మహిళా పోలీసు బృందంగా ఏర్పడి ఉత్సవాల నిర్వహణకు అవగాహన కల్పిస్తారు. ప్రభుత్వం మండల స్థాయిలో అధికారుల సమన్వయ కమిటీ పర్యవేక్షిస్తుంది. నిమర్జనంలో డీజే లకు అనుమతి లేదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టబద్ధంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి మల్లీశ్వరి , విఆర్వోలు , పంచాయతీ కార్యదర్శులు , వీఆర్ఏలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు పంచాయతీలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో 3 పంచాయితీలకు రూ.1లక్ష చొప్పున చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంచాయతీ సర్పంచులకు అందజేసినట్లు జనసేన మండల కన్వీనర్ అడపా నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో వచ్చిన వరదలకు తన సొంత నిధులు రూ.4కోట్లు కేటాయించిన సందర్భంగా పోలవరం నియోజకవర్గంలో 31 పంచాయతీలను ఎంపిక చేయగా వాటిలో మండలంలో మూడు పంచాయితీలు అప్పలరాజుగూడెం, బండివారిగూడెం, బంధంచర్ల పంచాయతీలను ఎంపిక చేశారని ఆ పంచాయితీలకు రూ.1లక్ష చొప్పున చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా కొయ్యలగూడెంలో అందజేశారని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఇచ్చిన హామీ నెరవేర్చి పంచాయితీలకు అండగా నిలిచారని రానున్న రోజుల్లో పంచాయితీలు అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చెక్కులు అందుకున్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు మాలెంపాటి హరిబాబు, పంచాయతీ సర్పంచ్‌లు కార్యదర్శులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలు నిర్వహించడం సంతోషదాయకం : ఎమ్మెల్యే



విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : నగర వ్యాప్తంగా గణపతి నవరాత్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు విజయ విహార్ సెంటర్, నాని ఫ్రూట్, రామ్ లక్ష్మణ్ జిమ్, 1 టౌన్ రామకోటి, కూరగాయల మార్కెట్, కుండి సెంటర్ లలో కొలువుదీర్చిన భారీ గణపయ్య విగ్రహాలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి దర్శించుకుకొని ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల వద్ద ఎమ్మెల్యే చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నగర వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు యువత అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోన్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. టీడీపీ నాయకులు మామిళ్ళపల్లి పార్థసారధి, గూడవల్లి వాసు, నాయుడు సోము, కార్పొరేటర్ కత్తెర రామ్మోహన్‌రావు, పిల్లిశెట్టి సంధ్య సురేష్, మారం అను మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని ఊరేగింపు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొరగన మూడి గ్రామంలో వరసిద్ధి వినాయకుని ఊరేగింపు కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యంగా ఈ ఊరేగింపు తీన్మార్ డప్పులతోను, విచిత్ర వేషధారణతోను, డీజే సౌండ్ తోను ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని డాన్సులతో అలరించారు. అనంతరం స్వామి వారిని ప్రధాన కాలువలో నిమజ్జనం చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకోడేరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గణపవరం: అకాల వర్షాల కారణంగా ముంపు గురైన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు విజయవాడ వరద బాధితులకు సహాయార్థం సీఎం సహాయనిధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. సోమవారం గణపవరం మండలం వల్లూరు గ్రామ సర్పంచ్ గణపవరం మండల సర్పంచుల చాంబర్ అధ్యక్షులు ముచ్చర్ల వేణుగోపాల మురళి కృష్ణ ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు రూ. 60 వేలు చెక్కును అందజేశారు. గణపవరం మండలంలో అప్పన్న పేట, మల్లపు రాజుపేట జనసేన నాయకులు గ్రామస్తులు 20 వేలు, ఎ గోపవరం జనసేన నాయకులు 10వేలు, అర్థవరం జనసేన నాయకులు 10 వేలు, కొమర్రు జనసేన నాయకులు 10వేలు, కొత్తపల్లి జనసేన నాయకులు రూ.11,800లు మొత్తం రూ.60 వేలు ఎమ్మెల్యే ధర్మరాజుకు అందజేశారు.

ఫైర్ ప్రేయర్ టీమ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలోని మర్రిగూడెంలో షాలేము గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షులు కురసం నిరీక్షణరావు అధ్యక్షతన స్థానిక చర్చినందు సోమవారం ఫైర్ ప్రెయర్ టీం 4వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీ నూతన అధ్యక్షు లుగా పాస్టర్ జి జ్యాన్ రాజు, గౌరవ అధ్యక్షులుగా పాస్టర్లు సిహెచ్ హోషేయ, కె. నిరీక్షణరావు, కార్యదర్శి వై. పాల్ చిన్నారావు, కోశాధికారి సిహెచ్ రమేష్‌లు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు అందరూ కలసి ఎంపికైన నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర ఎన్.సి.సి. పొలి టికల్‌వింగ్ అధ్యక్షులు రెవరెండ్ ఎం కరుణాకర్ ప్రసంగిస్తూ యేసుక్రీస్తు భూమి మీద శాంతి స్థాపన కోసం వచ్చారని క్రైస్తవ విశ్వాసులు సమాజ శాంతి స్థాపనకు కృషి చేయ్యాలన్నారు. నూతన అధ్యక్షులు జ్యాన్ రాజు మాట్లాడుతూ కమిటీ అబివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు టి. ప్రసన్న,టి. అకుల, దదాను, జాన్, మీకా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ 'డే'

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2023-24 సంవత్సరంలో తమ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని డిగ్రీ పొందడానికి అర్హులైన బీటెక్., ఎమ్‌బీఏ, ఎమ్‌టెక్. విద్యార్థులకు డిగ్రీ ప్రదానం చేసే కార్యక్రమం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆదివారం కళాశాల విద్యార్థుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటి, తిరుచిరాపల్లి డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.ఎస్ నరసింహ శర్మ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులుగా మీరు సాధించిన డిగ్రీ కేవలం మీ ఉపాధికి మాత్రమే పనికి వచ్చేదిగా కాకుండా దేశానికి పనికి వచ్చేదిగా ఉండాలన్నారు. అప్పుడే మన దేశం జరుపుకుంటున్న ఆజాది కా అమృత్ మహోత్సవ్ ఆత్మ నిర్భర్ భారత్ లాంటివి సఫలం అవుతాయన్నారు. మన భారత దేశంలో అధికంగా వున్న యువత చేతుల్లోనే దేశ

భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఇంజనీర్లుగా బయటకు వెళుతున్న మీ మేధా శక్తి దేశ ఆర్థిక అభివృద్ధికి దోహద పడాలని సూచించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన ఐఐటి, తిరుపతి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ మామిళ్ల రవి శంకర్ 3 ఎఫ్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ ఓ.పి. గోయెంకాలు మాట్లాడుతూ ఇప్పటి వరకు విద్యార్థులుగా ఉన్న మీరు బాహ్య ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారని గుర్తుంచుకోవాలని, కృషి, పట్టుదల, శ్రమలతో దేనినైనా సాధించవచ్చునని తెలిపారు. 2024 సంవత్సరానికి కళాశాల ఉత్తమ విద్యార్థిగా ఎంపిక అయిన ఈ.సి.ఈ విద్యార్థినీ కుమారి పండ్రాశ్రీ పావనికి బంగారు పతకం, ప్రశంసా పత్రంను అందజేశారు. కళాశాల టాపర్స్‌గా సివిల్ ఇంజనీరింగ్ నుంచి దొండపాటి పావని జ్యోతి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రావూరి సాయి వెంకట రోహిత్, మెకానికల్ ఇంజనీరింగ్ గంప లీల దుర్గా వర ప్రసాద్, ఈ.సి. ఈ. మద్దుల విజయ లక్ష్మీ, ఈ.సి.టి. పేరాబత్తుల భవానీ, సిఎస్‌సి. కలగ సాయి వెంకట మౌనిక, సి.ఎస్. టి.నుంచి వాసపల్లి రమాదేవి, ఎం. బి.ఏ.నుండి మల్లాది ఉమా సాయిశ్రీ మనోహరి, రామాయణం పావని కళ్యాణిలకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కోట్ల వెంకట రామకృష్ణ రావు, కోశాధికారి బాల కాశయ్య, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర రావు,టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు, డీన్స్,ఆయా ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పశువులకు అంటూ వ్యాధులు సోకే ప్రమాదం

విశాలాంధ్ర - కొవ్వూరు : అకాల వర్షాలు వరదలు కారణంగా పశువులకు అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని కొవ్వూరు పశు వైద్యశాల సహాయ సంచాలకులు వెంకటరెడ్డి అన్నారు. పశువులకు వచ్చే పలు అంటువ్యాధు లకు సంబంధించిన వ్యాక్సిన్లు ఉచితంగా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్షాల వలన పశువులకు వచ్చు గాలి కుంట వ్యాధి, చిడపారు వ్యాధి, గొంతువాపు వ్యాధులకు సంబంధించి అన్ని ప్రభుత్వ పశు వైద్యశాలల్లో వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. కొవ్వూరు, కొవ్వూరు పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులందరూ అశ్రద్ధ చేయకుండా పశువులకు వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలో ఏలేరు కాలువ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన పి నాయకంపల్లి, కె నాయకంపల్లి, పి సూరంపాలెం, యర్రంపాలెం గ్రామాలను ఎంపీడీవో వెంకట్రామన్ తహసీల్దార్ పి శ్రీనివాస్‌లు సోమవారం పరిశీలించారు. అక్కడి గ్రామ స్థాయి అధికారులందరూ అప్రమత్తంగా ఉండాల్సిందిగా, ఎప్పటికప్పుడు తగిన ఏర్పాట్లు చేసుకోవలసినదిగా ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. ఆ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎటువంటి ముంపు పరిస్థితులు లేవని గుర్తించారు. వారి వెంట పరిపాలనా అధికారి కె చంద్రరావు, కార్యదర్శి తరంగిణి నాయకులు, అధికారులు గ్రామ ప్రజలు ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - పెద్దాపురం : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ వారి ఆలయానికి హుండీల ద్వారా రూ. 7,65,921 ల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి టివి సూర్యనారాయణ తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ బాబు నాయుడు సమక్షంలో సోమవారం ఆలయ హుండీలను లెక్కించారు. 93 రోజుల కాల వ్యవధిలో అమ్మవారి ఆలయానికి రూ. 7.65.921ల ఆదాయం సమకూరిందని ఈఓ సూర్యనారాయణ తెలిపారు.గ్రామ పెద్దలు. ఆసాదులు, సేవాసంఘం మహిళలు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

బాధితులకు పునరావాస కేంద్రాలు సిద్ధం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కిర్లంపూడి, జగ్గంపేట : వరద బాధితులకు పునరావాస కేంద్రాలు సిద్ధం చేసినట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు తెలిపారు. ఏలేరు వరద బాధిత గ్రామాలో ఆయన సోమవారం పర్యటించి భాధితులను ఓదార్చి పురావాస కేంద్రాలకు చేరుకోవాలని ప్రజలను కోరారు. ఈ రాత్రికి మరింత వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో మీకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కాబట్టి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలన్నారు. అనంతరం పునరావాస కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు

జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, గంగిరెడ్ల దొరబాబు, మంచి కంటి శ్రీను, సూతి శ్రీను, పేపకాయల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపురం : అకాల వర్షంతో ప్రకృతి విలయతాండవం చేయగా నిరాశ్రయులైన విజయవాడ వరద బాధితులకు మూడు లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రి పంపించినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ.రాంబాబు తెలిపారు. మానవతా సేవా సంస్థ పిలుపుమేరకు మండల అధ్యక్షులు పప్పు సత్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గోపాలపురం మండలంలో అన్ని గ్రామాల నుండి గత మూడు రోజులుగా విరాళాల సేకరణ చేసి... నిల్వ ఉండేలా నిరాశ్రయులకు ఉపయోగపడే ఆహార పదార్థాలను వారికి అవసరమైన దుప్పట్లు చీరలు, లుంగీలు, సుమారు 3 లక్షల రూపాయల విలువైన సామాగ్రిని గోపాలపురం మండలం నుంచి మానవతా సభ్యులు విజయవాడ వెళ్లి నేరుగా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరియు విరాళాల సేకరణలో సహకరించిన మానవతా సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు. బాధితులకు అవసరమైన సామాగ్రిని అందించే కార్యక్రమంలో గడా జోగేంద్ర ప్రసాద్ (ట్రెజరర్)నెల్లి చంద్రశేఖర్ (వైస్ చైర్మన్) సభ్యులు ముప్పన కృపా వరప్రసాద్, గుబ్బా లక్ష్మణరావు, జుత్తిగ సూర్యచంద్రం, హేమంత్ , గోరిసిపాటి గురుమూర్తి , ముప్పిడి అనుదీప్ రెడ్డి ,గుబ్బా శ్రీను (మాస్టర్), మానూరి బాలాజీ, గుబ్బా శ్రీను, సి ఆర్ పి నాగరాజు, కుక్కల కీర్తి కుమార్, పగడాల మల్లేశ్వర రావు, అప్పికొండ శివ నాగు, పిల్లి శ్రీను ,చెల్లి శివకుమార్, చల్లా ప్రభాకర్, ఎల్ఐని రాధాకృష్ణ పాల్గొన్నారు.

చిరుతను పట్టుకునేందుకు సర్వం సిద్ధం

అటవీప్రాంతంలో చిరుత సంచారం
జిల్లా అటవీశాఖాధికారి ఎస్.భరణి

విశాలాంధ్ర - రాజానగరం : దివాన్ చెరువు రిజర్వ్ అటవీ ప్రాంతంలో గత మూడు రోజులుగా సంచరిస్తున్న చిరుతను భద్రంగా పట్టేందుకు సర్వం సిద్ధం చేశామని తూర్పు గోదావరి జిల్లా అటవీశాఖాధికారి(డిఎఫ్ఓ) ఎస్.భరణి అన్నారు. మండలంలోని దివాన్ చెరువు అటవీశాఖ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ నందు చిరుతను పట్టేందుకు డిఎఫ్ఓ భరణి నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక విలేఖర్లకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దీనిలో భాగంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిరుతపులి ప్రస్తుతం రిజర్వ్ అటవీప్రాంతంలో సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాలో గుర్తించినట్లు చెప్పారు.అలాగే చిరుత పులి పాదముద్రలు గుర్తించామన్నారు. గత మూడు రోజులుగా అటవీ బయట ప్రాంతంలో మనుషులకుగాని, పశువులకుగాని ఎటువంటి హానిగాని ప్రాణనష్టం చేయలేదని స్పష్టం చేశారు.చిరుతను బంధించేందుకు మరో సారి బోనులు సిద్ధం చేశామన్నారు. దివాన్ చెరువు రిజర్వ్ అటవీ ప్రాంతాలలో చిరుతపులి సంచారం బట్టి ట్రాప్ కెమెరాలు అమరిక మార్పులు చేసినట్లు డిఎఫ్ఓ భరణి తెలిపారు.

అసత్య ప్రచారాలు నమ్మద్దు

చిరుత పై కొంతమంది ఆకతాయిలు చేస్తున్న అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని డిఎఫ్ఓ భరణి చెప్పారు. అధికారంగా తమ శాఖ విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే పరిగణంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు దరఖాస్తులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయము నందు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా తహసీల్దార్ వారి కార్యాలయములో పెన్షన్లకు 1దరఖాస్తు, కళాకారుల పించను కొరకు 4 దరఖాస్తులు, డ్రైనేజీ కొరకు దరఖాస్తు -1, మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించడమైనదని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎంపిడినాతి బుజ్జి, తహశీల్దార్, టి రాజేశ్వరరావు, ఇఓ(పిఆర్ ఆర్డి) డి శ్రీనివాస్ వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రులు

విశాలాంధ్ర - కాకినాడ : సర్పవరం పనసపాడు ప్రధాన రోడ్డు వినాయక నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నవరాత్రులు నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనసేన నాయకుల దినవహి పేర్రాజు అనే పేరుబాబు సునీత దంపతులు పంచామృతాభిషేకం, గరిక పూజ, కలశ స్థాపన, అఖండ దీపారాధన జరిపించి, స్వామివారి నవరాత్రుల మహోత్సవములు ప్రారంభించడం జరిగింది. శ్రీ స్వామివారి ఆలయానికి శ్రీ స్వామివారి దర్శనార్థం భక్తులు తండోపతండలుగా విచ్చేసి తీర్థప్రసాదాలు తీసుకుని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

ముని ప్రసాద్ వర్ధంతి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్ఆర్‌పిఎస్ నాయుకుడు స్వర్గీయ మల్లిపూడి శ్రీ వెంకట ముని ప్రసాద్ నాల్గవ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం కూటం నిర్వహించారు. మండల కో ఆప్టెటెడ్ సభ్యులు కోరుమిల్లి యేసు రత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జ్ఞాపకార్థం కూటంలో మునిప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని యేసు క్రీస్తును ప్రార్థించారు. సర్పంచ్‌గా తన పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి మునిప్రసాద్ చేసిన సేవలు మరువ లేనివని వక్తలు కొనియాడారు. సంఘ సేవకులు, సంఘ విశ్వాసులు, మాల్లిపూడి శివ కుమార్, కుటుంబ సభ్యులు ముని ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు అందచేశారు.